



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 20 సెప్టెంబర్ 2025

పేజీలు 16





# పలుకే అసత్యం..!



సమాచార హక్కు ద్వారా తిరుమల రెడ్డికి చెందినట్టుగా అసలు ప్లాన్ లో ఉన్న దృశ్యం

ఎక్కడ చూసినా కాంట్రవర్సీ...

దబాయింపు ధోరణితో దౌర్జన్యకాండ...

నారాయణుడి కబ్జాల పర్వం ఇంతింత కాదయా..?

"నేటి దినపత్రిక సూర్య" కథనంతో ఒక్కొక్కరుగా


బయటకు వస్తున్న బాధితులు...

తిరుమలరెడ్డి తిరుగుబాటుతో పలాయనం...

అప్పటి వైసిపి ప్రజాప్రతినిధుల అండదండలతో కేసు లేకుండా చేసుకున్న వైనం

కడప జిల్లా చక్రాయపేట మండలం, ముద్దప్ప గారి పల్లి గ్రామానికి చెందిన తిరుమలరెడ్డి తనకు జరిగిన అన్యాయాన్ని "నేటి దినపత్రిక సూర్య" దృష్టికి తీసుకొచ్చారు. ఇలాంటివి పునరావృతం కాకుండా మీడియా ద్వారా అందరికీ తెలియజేయాలన్నదే తన ఉద్దేశం అని తిరుమలరెడ్డి "నేటి దినపత్రిక సూర్య"కు చెప్పారు.

మిగతా 3లో



అప్పటి జిల్లా ఎస్పీకి సత్యనారాయణ రెడ్డి పై ఫిర్యాదు చేస్తూ తిరుమలరెడ్డి భార్య ఇచ్చిన అర్జీ

చెప్పేవన్నీ నీతులు.. చేసేవన్నీ కబ్జాలు.. ఈ తాజా నానుడి సత్తికి అతికినట్టు సరిపోతుందని అతని బాధితులు అంటున్నారు మరి. పలికే ప్రతి పలుకు అసత్యం. ఎక్కడ చూసినా.. ఏమి చేసినా కాంట్రావర్సీ.. ఇది కళ్యాణ దుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం మారు మూల గ్రామం నుండి అనంతపురం వలస వచ్చి, వైసిపి నాయకుడిగా చలామణి అవుతున్న సత్య నారాయణ వ్యవహారం. "నేటి దినపత్రిక సూర్య" బుధవారం ప్రచురిం చిన "అనంతనగరంలో మహా మోసగాడు" కథనం విస్తృత ప్రచారం పొందడంతో ఆయన బాధితులు ఒక్కొక్కరిగా బయటకు వస్తున్నారు.

ఏపీ క్రైమ్ మేజర్ న్యూస్




## కీచకులకు అండగా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నతాధికారులు

ఘటన జరిగినా పట్టించుకోని దౌర్భాగ్య పరిస్థితి

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

గతంలో జరిగిన వ్యవహారంపై చర్యలు శూన్యం

గుట్టు చప్పుడు కాకుండా మళ్లీ విధుల్లోకి తీసుకున్న వైనం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న తంతుపై సర్వత్రా విమర్శలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీచకులు కామాంధులకు ఉన్నతాధికారులు అండగా నిలుస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీ అంశమైన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని హౌస్ సర్జన్ వైద్యురాలిపై గత పది రోజుల క్రితం బయటి నుంచి వచ్చిన ఓ కామాంధుడు ఆమెను బలవంతం చేయబోయాడు. ఈ ఘటనకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత వారం రోజుల క్రితమే దుమారం రేగింది. అయితే ఆనాడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారిని ఇద్దరూ సెక్యూరిటీ

మిగతా 2లో




## డాక్టర్ అవ్వాల్సిన విద్యార్థి

### సహవాస దోషం వల్ల, చైన్‌స్నాచర్‌గా మారి కటకటాల్లోకి!!!

మంచి మార్కులతో మెడిసిన్ అవ్వాల్సిన విద్యార్థి, తన స్నేహితుడి చెడు అలవాట్ల కారణంగా మహిళల మెడలో బంగారు గొలుసులను దొంగతనం చేయటం నేర్చుకున్నాడు..

ఆరు నెలల్లో 14 దొంగతనాలు చేసి తారా స్థాయికి వెళ్ళిపోయాడు. చిన్న క్లూ ఆధారంగా అనంతపురం పోలీసులు, ఇద్దరు స్నేహితులను కటకటాల వెనక్కి పంపారు.

వారి వద్ద నుంచి రూ35 లక్షలు విలువచేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కంబదూరు సమీప గ్రామంలో నివాసం ఉంటున్న యశ్వంత్ రాజులు చిన్నప్పటి నుంచి స్నేహితులు యశ్వంత్ తన ఊర్లోనే ఉంటూ చిన్నాచితకా పనులు చేసుకుంటున్నాడు రాజు మాత్రం మంచి చదువులు చదువుకోవాలని

మిగతా 2లో




## శ్రీనివాసులు సీటు కదిలిస్తారా..?

పాతికేళ్లుగా ఒకే చోట పాతుకుపోయిన శ్రీనివాసులు సీటు కదిలిస్తారా..? అన్నది ప్రశ్న మాత్రమే కాదు సుమా.. ఆ కార్యాలయ వర్గాల్లో పందెం కూడా. మరి జిల్లా కలెక్టర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ.ఆనంద్ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టేరా..?

# 25 ఏళ్లుగా పాతుకుపోయాడు..!

ఉద్యోగం పొందినప్పటి నుంచి ఒకే సబ్ డివిజన్లో విధులు

లస్కర్లతో ఆర్డర్‌లీ పనులు చేయించుకుంటున్న వైనం..

పొలిటికల్ లాబీయింగ్ తో బెదిరింపులు

ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు ఆగడాలతో ఉద్యోగులకు తీవ్ర అవస్థలు..

ఒకటి కాదు రెండు కాదు ఆ మాటకొస్తే ఐదు అంతకంటే కాదు.. అంతకుమించి చెప్పాలంటే ఏకంగా పాతికేళ్లు ఉద్యోగంలో చేరిన చోటే పాతుకుపోయిన పొలిటికల్ లాబీయిస్ట్‌పై కథనమిది.

**అనంతపురం, మేజర్‌న్యూస్ :** అనంతపురం ఇరిగేషన్ సబ్‌డివిజన్‌లో వర్క్ ఇన్స్పెక్టర్‌గా విధుల్లోకి చేరాడు అఖిల శ్రీనివాసులు. అయితే అప్పటి నుంచి పదోన్నతులు పొందినప్పటికీ ఈయనకు మాత్రం స్థానచల నం జరగలేదు. వాస్తవానికి ప్రభుత్వ ఉద్యోగు లకు స్థానచలనం అన్నది తప్పనిసరి. అలా బదిలీలు జరిగిన పక్షంలో అవినీతి, పెత్తనం పెట్రేగిపోతుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం బదిలీలు తప్పనిసరి చేసేందుకు

మిగతా 2లో

## రాయదుర్గం ఇంచార్జ్ ఎంఈఓగా మహమ్మద్ ఇర్షాద్



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండల ఇంచార్జి విద్యాశాఖా ధికారిగా మహమ్మద్ ఇర్షాద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని టూ టౌన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఇర్షాద్ ఇటీవల ఖాళీ అయిన రాయదుర్గం ఎంఈఓగా నియమింపబడ్డాడు. బాధ్యతలు తీసుకున్న ఇంచార్జి ఎంఈఓ ను ఎంఈఓ2 వెంకటరమేష్ తో పాటు స్థానిక ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సేవ్ మెడికల్ ధర్నాలో పాల్గొన్న వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండ తాలూకా ఆఫీస్ వద్ద శుక్రవారం నిర్వహించిన సేవ్ మెడికల్ ధర్నాలో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి హీరేహాళ్ వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు హెచ్ కె హనుమంత్ రెడ్డి,, టేకు రాజు, సంతోష తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా పోలీస్ శాఖకు..

# నూతన జాగిలం 'టైగర్'

**నూతన జాగిలాన్ని పరిశీలించిన...జిల్లా ఎస్.పి ,పి.జగదీష్**

**మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి**

**అనంతపురం జిల్లాకు చేరుకున్న కొత్త జాగిలం**

**నార్కోటిక్స్ పసిగట్టడం... నేర పరిశోధనలో (ట్రాకర్) 'క్లూ' ఇవ్వడంలో ఈ జాగిలం దిట్ట : అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : కేసుల ఛేదన, నేరస్థులను గుర్తించడం మరియు నార్కోటిక్స్ (గంజాయి, తదితర మత్తు పదార్థాలు) పసిగట్టడంలో దిట్ట అయిన నూతన పోలీసు జాగిలం 'టైగర్' జిల్లా పోలీస్ శాఖకు రావడం జరిగిందని జిల్లా ఎస్పీ జగదీష్ , తెలిపారు. కీలక కేసుల ఛేదింపు సవాళ్లను తిప్పికొట్టడంలో ఉపయోగపడే ఈ జాగిలం రాకతో జిల్లా పోలీస్ శాఖ మరింత బలోపేతం కావడం జరిగిందన్నారు. 'టైగర్' అనే బెల్జియం మలనాయిస్ జాతికి చెందిన నూతన జాగిలం మంగళగిరి హెడ్ హెడ్ క్వార్టర్స్ లో 10 నెలల పాటు శిక్షణ పొందిందన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన పోలీస్ జాగిలం 'టైగర్' ను జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల ఛేదనలో కీలకమైన జాగిలాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డాగ్ స్క్వాడ్ మరింత సమర్ధవంతంగా విధులు నిర్వర్తించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ జాగిలంతో మొత్తం డాగ్ స్క్వాడ్ సంఖ్య 7 కి చేరుకుందన్నారు.

## మోకాళ్ళ పై కూర్చుని విఆర్ఏలు నిరసన



గుత్తి, మేజర్ న్యూస్ : మండల గ్రామ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని విఆర్ఏ లు శుక్రవారం మోకాళ్ళ పై కుర్చోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వినూత్న నిరసన చేపట్టారు. విఆర్ఏ లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ గ్రామ సహాయకులు మండల సంఘం అధ్వర్యంలో నాయకులు సుధాకర్, నారాయణ స్వామి, చిరంజీవి, రెండవరోజు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయపాలన లేకుండా విధులు నిర్వహిస్తున్న విఆర్ఏ ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ప్రభుత్వాలం మారుతున్న విఆర్ఏ ల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చనిపోయిన విఆర్ఏ కుటుంబానికి ఉద్యోగం కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా విఆర్ఏ ల ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వీటితో పాటు పలు డిమాండ్ లను తెలిపారు. విఆర్ఏ లు ధనంజయ్య, ఆదినారాయణ, వినోద్,సుధాకర్, జగదీష్‌తో పాటు తదితర విఆర్ఏ లు పాల్గొన్నారు.

# డాక్టర్ అవ్వాల్సిన విద్యార్థి

» మొదటి పేజీ తరువాయి

ఉన్నత ఆశయంతో మెడిసిన్ సీటు సంపాదించేందుకు మార్కులను కూడా తెచ్చి పెట్టుకున్నాడు డాక్టర్ కావాలని కలలు కన్నాడు తన స్నేహితుడు యశ్వంత్ కారణంగా చెడు సావాసాలకు అలవాటు చేసి దొంగగా మారాడు. యశ్వంత్ మహిళల మెడలో దొంగతనం బంగారు ఆభరణాలను దొంగతనాలు చేయడం నేర్పరి. రాజు బైక్ రైడర్ గా మంచి అనుభవం ఉంది. వేగంగా వెళుతూ మహిళల మెడలో బంగారు గొలుసులను యశ్వంత్ కాజేస్తే,, రాజు ఎవరికీ దొరక్కుండా గంటకు,150 కిలోమీటర్ల స్పీడ్ తో బైక్లు ను రైడ్, చేసి ఎవరికీ దొరక్కుండా పరారీ అవడంలో సిద్ధహస్తుడిగా మారాడు. దొంగతనము,చేసిన, బంగారాభరణాలను, తాకట్టు పెట్టడం, నగదును తీసుకుని గోవా కు వెళ్లి స్నేహితులతో ఎంజాయ్ చేస్తూ అనుభవించారు ఇద్దరు. స్నేహితులు. కళ్యాణదుర్గం ప్రాంతాలలో తమను గుర్తుపడతారని సింగనమల నియోజకవర్గం తాడిపత్రి నియోజకవర్గంలో పుట్లూరు ఎల్లనూరు ప్రాంతాలలో అనంతపురం నగర శివారులలో వరుస దొంగతనాలకు పాల్పడ్డారు. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ఈ కేసును చాలెంజింగ్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ జగదీష్ స్పెషల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులతో పాటు సిసిఎస్ సిఐలు జైపాల్ రెడ్డి, శేషగిరి, వలీమ్ భాషలకు, ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేసి లోతుగా దర్యాప్తు చూపెట్టారు, పక్కా ప్లాన్ తో వీరిద్దరిని అదుపులోకి తీసుకొని వీరి వద్ద నుంచి సుమారు 35 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలతో పాటు రెండు బైక్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. మీరు దొంగతనాలతో పాటు నకిలీ దొంగ నోట్లను తయారు చేయడంలో ఉపయోగించిన ప్రింటర్లను నకిలీ దొంగ నోట్లను, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు నేడు మీడియా సమావేశంలో తెలియజేశారు.

## కీచకులకు అండగా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నతాధికారులు

» మొదటి పేజీ తరువాయి

సూపర్వైజర్లు, మరో సిసి ఫుటేజ్ ఆపరేటర్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన అటెండర్ తో కలిసి సిసి ఫుటేజ్ ను నిశితంగా పరిశీలించారు. ఇదంతా సంఘటనకు ఒకవైపు, కానీ సంఘటన జరిగి వారం రోజులు గడిచినా కూడా కనీసం ఈ అంశానికి సంబంధించి ఒక్క ఫిర్యాదు కూడా చేయకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కింది స్థాయి ఉద్యోగి టెక్నీషియన్ గా ట్రైనింగ్ చేస్తున్న ఓ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ వ్యవహారంలో సదరు ఉన్నతాధికారిని గుట్టుచప్పుడు కాకుండా ఆ ఉద్యోగిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి సూపర్ స్పెషాలిటీకి మార్చి అతని వద్ద నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిందని విమర్శలు వచ్చాయి. దీంతో నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలు రాయడంతో అతనిని మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు. అనంతరం మరో మూడు నెలలు పొడగించి గుట్టు చపుడు కాకుండా మరోసారి అతనికి మళ్లీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కీలక విభాగంలో విధులను కేటాయించారు. ఈ అంశంలో సదరు ఉన్నతాధికారిని అతని నుంచి భారీ ఎత్తున ముడుపులు తీసుకుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కనీసం ఫిర్యాదు కూడా చేయలేదు.. :** అభం శుభం తెలియని ఓ హౌస్ సర్జన్ వైద్యురాలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కీలక విభాగంలో అర్ధరాత్రి పనిచేస్తున్న సమయంలో బయటి వ్యక్తి సదరు వైద్యురాలిపై అఘాయిత్యానికి వడిగట్టాడని విషయం తెలుసుకున్న కనీసం చర్యలకు పూనుకోలేదు. అదేవిధంగా ఫిర్యాదు కూడా చేయకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంలో కీలకంగా వ్యవహరించిన సదరు ఉన్నతాధికారిని మౌనం వహించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగే నాన్న ఆర్భాటాలకు హంగులు ఆర్భాటాలు చేస్తూ డప్పులు కొట్టుకుంటున్న సదరు ఉన్నతాధికారి ఇలాంటి వ్యవహారంలో కనీసం ఫిర్యాదు కూడా చేయకపోవడంపై తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అసలు ఏమి జరుగుతుందో అంటూ పెద్ద ఎత్తున ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**చర్యలు శూన్యం.. :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం దొంగతనాలు మద్యం మత్తులో తూగే వారి సంఖ్య అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సదరు వ్యవహారాలకు పాల్పడుతున్న వారిపై కనీస చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోందంటూ విమర్శిస్తున్నారు. ఆసుపత్రికి ప్రధానంగా రోగుల క్షేమం కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమ సొంత ప్రయోజనాలతో ఆసుపత్రిని పూర్తిగా అగౌరవపరిచే విధంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు వస్తున్నాయి. గత కొద్ది రోజుల నుంచి చోటు చేసుకున్న అనేక అంశాలు ఇందుకు నిదర్శనంగా మారాయి. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన కనీస ఉన్నతాధికారి కూడా హాజరు కాకపోవడం పై ప్రజా ప్రతినిధులు సంబంధిత ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన పరిస్థితులకు సమాధానం చెప్పలేనంత దిగజారుడు వ్యవహారం కొనసాగుతున్న నేపథ్యంలోనే ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారులు ఎవ్వరు హాజరు కాలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కామాంధులకు అండగా నిలుస్తున్న ఉన్నతాధికారులను విధుల నుంచి తొలగించాలని పెద్ద ఎత్తున డిమాండ్ కొనసాగుతోంది.

## పాతికేళ్లుగా పాతుకుపోయాడు..!

» మొదటి పేజీ తరువాయి

మరో కారణం. వాస్తవానికి మూడు లేదా ఐదు సంవత్సరాలు ఒకే చోట విధులు నిర్వర్తించిన వారిని తప్పనిసరిగా బదిలీలు చేస్తారు. మరి అఖిల శ్రీనివాసులు ప్రభుత్వ నిబంధనలకు అతీతంగా విధుల్లోకి చేరిన కార్యాలయంలోనే పాతికేళ్లుగా పాతుకుపోయాడంటే అతని సామర్థ్యం ఏమిటో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్ని సంవత్సరాలుగా ఒకే చోట విధుల్లో ఉన్న ఆయన ఇప్పుడు ఏ ఈ గా ఉన్నారు. ఇరిగేషన్ శాఖలో తన తండ్రి లస్కర్‌గా ఉన్న సమయంలో నుంచే ఆయన స్థానంలో పలుమార్లు లస్కర్ విధులు నిర్వర్తించిన ఈయనకు ఈ శాఖపై విపరీతమైన పట్టు ఉంది. ఇదే శాఖలో ఉద్యోగిగా చేరిన అఖిల శ్రీనివాసులు సహచర, కింద స్థాయి ఉద్యోగుల పట్ల చండశాసనుడుగా మారినట్లు ఆ శాఖ ఉద్యోగులు వాపోతున్నారు. ఈయనఆగడాలతో ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతూ.. ఈ సబ్ డివిజన్ నుండి ఇతను ఎప్పుడెప్పుడు బదిలీపై వెళ్తాడా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.

**లస్కర్లతో ఆర్డర్లీ పనులు చేయించుకుంటున్న వైనం..**

పోలీస్ శాఖలో ఉన్న బ్రిటీష్ కాలం నాటి ఆర్డర్లీ వ్యవస్థను ప్రభుత్వం తొలగించి దశాబ్దాలు గడుస్తోంది. అయినా అనంతపురం ఇరిగేషన్ శాఖ సబ్ డివిజన్ ఏఈ అఖిల శ్రీనివాసులు మాత్రం తన ఇంటి పనులకు లస్కర్లను ఉపయోగించుకుంటున్నట్లు పలువురు లస్కర్లు వాపోతున్నారు. ఎవరైనా బయటికి చెప్పినా.. తాను చెప్పిన మాట వినకపోయినా.. డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వనని బెదిరిస్తూ పబ్బం గడుపుకుంటున్నాడు.

**పొలిటికల్ లాబీయింగ్‌తో బెదిరింపులు.. :** ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ జెండా పంచన చేరడం ఈయనకు వెన్నతో పెట్టిన విద్య. అందుకే పొలిటికల్ లాబీయింగ్ తో పాతికేళ్లుగా ఒకే చోట పాతుకుపోయి, కార్యాలయంలో పెత్తనం చలాయిస్తున్నాడు. తనపై అధికారులను సైతం నాకు ఫలానా ప్రజాప్రతినిధి తెలుసు నేను చెప్పినట్టు వినకపోతే ఖబర్దార్ అని బెదిరిస్తున్నట్లు సొంత శాఖ ఉద్యోగులే బాహాటంగా చెబుతున్నారు.

## అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్... సీజ్ చేసిన కంబదూరు ఎస్సై లోకేష్



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామం వాగు నుండి రాత్రిపూట అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి ఇసుకను తరలిస్తుండగా రాబడిన సమాచారంతో ఎస్సై లోకేష్ తన సిబ్బందితో వెళ్లి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై లోకేష్ మీడియాతో మాట్లాడుతూ కంబదూరు మండల వ్యాప్తంగా ఇలాంటి అక్రమ రవాణాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని మీడియాకు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఇలాంటి అక్రమ రవాణాలు జరుగుతుంటే మాకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్ఐ లోకేష్ తెలిపారు.

## నేడే ఎర్రగుడి గ్రామంలో శ్రీ గిరినాథ స్వామి జలధి పూజ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఎర్రగుడి గ్రామ ప్రజలకు ఆరాధ్య దైవమైన శ్రీ గిరినాథప్ప స్వామి జలధి పూజ కార్యక్రమం శనివారం నిర్వహిస్తామని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం స్వామి ఆలయంలో ఉదయం నుంచి స్వామి వారి మూలవిరాటకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, అనంతరం గ్రామ సమీపంలో ఉన్న పెద్దవంకకు అర్చకులు గ్రామ ప్రజల అక్కడికి వెళ్లి మడుగులోని (నీటిలో) అర్చకులు గంగ పూజ చేసి అనంతరం కలశంలో గంగను భజనలతో తీసుకొచ్చే కార్యక్రమం ఉంటుందని, అలాగే అర్చకులకు పూనకంపుని భక్తులు కోరుకొనే కోరికలను తీర్చడం జరుగుతుందని కావున అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొనాలని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు తెలిపారు.

# ఐసిడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు

గుమ్మగట్ట మేజర్ న్యూస్ : ఐసిడియస్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు జరిగే పోషణ మాసోత్సవాల సందర్భంగా గుమ్మగట్ట మండలంలోని75 వీరాపురం అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసోత్సవాలు ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో జరిగే పోషణ మాసోత్సవాలు కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ రామ కిషోర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి థీమ్ ఊబకాయం – పిల్లల వయస్సుకు, ఎత్తుకు తగిన బరువు కంటే ఎక్కువగా ఉండడాన్ని పిల్లల్లో ఊబకాయం అంటారు. పిల్లల్లో ఊబకాయం రావడానికి కారణాలు ఎక్కువగా జంక్ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్, స్వీట్స్ తినడం, శారీరక శ్రమ లేకపోవడం, పిల్లలు ఆటలకు బదులు మొబైల్ ఫోన్, టీవీ, వీడియో గేమ్స్ ఎక్కువగా చూడడం, బాల్యంలో వచ్చే ఊబకాయాన్ని నివారించడానికి చిట్కాలు పిల్లలకు ఆహార అలవాట్లు మార్చాలి, పండ్లు, కూరగాయలు తీసుకోవాలి, తక్కువ ఆయిల్ ఫుడ్, జంక్ ఫుడ్ తగ్గించాలి, అలాగే ఆహారంలో చక్కెర, నూనె వినియోగం తగ్గించాలి. ప్రతిరోజు వ్యాయామం శారీరక శ్రమ చేయించాలి, ఆటలు అవుట్



డోర్ గేమ్స్/ స్కిప్పింగ్/సైక్లింగ్ చేయించాలి, పిల్లలుతినేటప్పుడు టీవీ, మొబైల్ ఫోన్ గేమ్స్ చూసేది తగ్గించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడి కార్యకర్తలకు కొన్ని సూచనలు చేశారు. బి ఎం ఐ స్క్రీనింగ్ అనగా బాడీ మాస్ ఇండెక్స్ పిల్లల యొక్క ఎదుగుదల కొలవడం, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు చేయవలసిన యాక్టివిటీ పిల్లల వయస్సుకు ఎత్తు, బరువు సరిగా ఉన్నాయా లేదా కొలత వేసి చెక్ చేయడం, మీ అంగన్వాడీ కేంద్రంలో ఎంతమంది పిల్లలు అండర్ వెయిట్, నార్మల్/ఓవర్ వెయిట్/ఓబెసి ఊబకాయం లో ఉన్నారు రిజిస్టర్ లో నోట్ చేసుకోండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశ, అంగన్వాడి టీచర్లు, మరియమ్మ, అరుణ, సరోజమ్మ, తల్లులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# గంగవరం గ్రామంలో 8వ రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామంలో సెంటర్ 1లో 8వ రాష్ట్రయ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్లు కార్తీక్ రెడ్డి పాల్గొనగా సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం అందరి చేత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ శుక్రవారం పురుషుల భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యం, గర్భిణీ స్త్రీలు పోషణ, శిశు సంరక్షణ, ఇది కేవలం మహిళల బాధ్యత మాత్రం కాదని పురుషులు కూడా భాగస్వాములు కావాలన్నారు పురుషులు చేయగల ముఖ్యమైన పాత్రలు గురించి తెలిపారు. శిశు సంరక్షణలో సహకారం, తండ్రిగా పిల్లలు ఆహారం, నిద్ర, ఆరోగ్యం పై శ్రద్ధ, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం సహాయం, ఆరోగ్యకరమైన ఆహారం సిద్ధం చేయడం, వైద్య పరీక్షలకు తీసుకువెళ్లడం, పురుషులు చురుకుగా పాల్గొనడం వల్ల తల్లి ఆరోగ్యం మెరుగవుతుందని, శిశువు ఆరోగ్యం బలపడుతుంది, కుటుంబ బంధం గాఢమవుతుందని, సమాజంలో లింగ సమానత్వం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# పలుకే అసత్యం..!!

›› మొదటి పేజీ తరువాయి

**దొంగ రిజిస్ట్రేషన్‌తో దొరికిపోయాడు..**

బళ్లారి బైపాస్ అశోక్ టీ స్టాల్ సమీపాన తిరుమలరెడ్డి, అతని భార్య స్వర్ణలతకు 8.5 సెంట్ల స్థలం ఉంది. లక్షలు విలువ చేసే ఈ స్థలాన్ని ఎలాగైనా కాజేయాలన్న ఉద్దేశంతో మరో ముగ్గురిని జతచేసుకొని సత్యనారాయణ బడా ప్లాన్ వేశాడు. అనంతపురం తహసిల్దార్ కార్యాలయంలో అసలు ప్లాన్ లో ఉన్న లెటర్స్ ని మాల్ ప్రాక్టీస్ చేయించి, 2020 అక్టోబర్లో దొంగ రిజిస్ట్రేషన్ పట్టా పుట్టించాడు. నిజమైన వారసులు స్థానికంగా లేకపోవడంతో అక్కడ ఉన్న కిరాణా షాపును ముందుగానే ఖాళీ చేయించి, షాపు తో పాటు షెడ్డును స్వాధీనం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న అసలు వారసుడు తిరుమలరెడ్డి ఎదురు తిరిగాడు.



అనంతపురం తహసిల్దార్ కార్యాలయంలో మాల్ ప్రాక్టీస్ చేసి లెటర్స్ మార్చిన దృశ్యం

**బయటపెట్టిన ఆర్‌టిఐ అసలు నివేదిక..**

వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని భూ సర్వే కార్యాలయంలో ఆర్టిఐ ద్వారా సమాచారాన్ని తిరుమలరెడ్డి కోరాడు. అనంతపురం తహసిల్దార్ కార్యాలయంలో అయితే ప్లాన్‌మాల్ ప్రాక్టీస్ చేయించగలరు గాని.. జిల్లా కలెక్టర్ ఆధీనంలోని భూ సర్వే కార్యాలయంలో సత్యనారాయణ రెడ్డి పప్పులు ఉడకలేదు. దీంతో నిజమైన ప్లాన్‌లో తిరుమలరెడ్డి, అతని భార్య అసలైన వారసులుగా స్పష్టమైంది.

**ఒక్కొక్కరుగా వెలుగులోకి వస్తున్న బాధితులు..**



తిరుమలరెడ్డి బాధితుడు

అనంత నగరంలో మహా మోసగాడు.. 'ఎవరీ నక్క వినయాల సత్తి' శీర్షికన **"నేటి దినపత్రిక సూర్య"** కథనం ప్రచురించడంతో అతని బారిన పడ్డ బాధితులు ఒక్కొక్కరుగా వెలుగులోకి వస్తున్నారు. ఇప్పటికే ఎ"నేటి దినపత్రిక సూర్య" కార్యాలయాన్ని సంప్రదించగా.. ఇతగాడు చేసిన మోసాలు అన్నిటిని కథనాల రూపంలో పాఠకుల ముందుకు తీసుకురాబోతున్నాం.

**అప్పటి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు.. వైసిపి ప్రభుత్వం కావడంతో**

**కేసులు లేకుండా చేసుకున్న వైనం..**

2020 అక్టోబర్ 16న తిరుమలరెడ్డి భార్య అప్పటి జిల్లా ఎస్పీకి తనకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తూ పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేసింది. అప్పటి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాలుగవ పట్టణ సిఐ రంగంలోకి దిగి విచారణ చేసి ఇది తిరుమల రెడ్డికి చెందిన ఆస్తిగా స్పష్టమైందని, తిరిగి ఆ కిరాణా షాపుని, మెకానిక్ షెడ్ ని తిరుమల రెడ్డికి అప్పగించారు. అయితే తిరుమలరెడ్డి తమ స్థలాన్ని కబ్జా చేయాలని చూసిన సత్యనారాయణ రెడ్డి తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేయాలని పట్టు పట్టినప్పటికీ, వైసిపి ప్రభుత్వం కావడంతో సత్యనారాయణ రెడ్డి కేసు లేకుండా చేసుకున్నాడని బాధితులు అంటున్నారు.

# రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ కేంద్రం ఉరవకొండ పట్టణంలో రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ చైర్మన్ సప్తగిరి మల్లికార్జున, ప్రెసిడెంట్ ఎం.ఎన్ షాహిన్ తెలిపారు. శుక్రవారం రాష్ట్రస్థాయి పోటీల వివరాలను సెపక్ తక్రా క్రీడా నిర్వాహకులు విలేకరులకు వెల్లడించారు. సెప్టెంబర్ 21, 22 తేదీలలో రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు సప్తగిరి మల్లికార్జున తెలిపారు. రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా క్రీడా పోటీలు స్థానిక జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల, ఆర్ డి టి ఫీల్డ్ ఆఫీసు కేంద్రంగా జరుగుతున్నట్లు వివరించారు. పోటీల్లో 26 జిల్లాల నుంచి బాల బాలికల జట్లు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేసి ఇక్కడ ఎంపికైన జట్టు ఉత్తరాఖండ్ లో వచ్చే నెల అక్టోబర్ లో జాతీయస్థాయి జూనియర్ బాల బాలికల సెపక్ తక్రా పోటీలలో ఆంధ్ర రాష్ట్ర జట్టు పాల్గొంటుందని చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే అనంతపురం జిల్లా జట్టుకు, గెలుపొందిన క్రీడాకారులకు క్రీడా దుస్తులు, మెమెంటోలు, షీల్డ్ కప్పులు స్థానిక ఎస్ కే ఆర్ రిక్రియేషన్ క్లబ్ వారు అందించనున్నట్లు తెలిపారు. సంఘం చైర్మన్ సప్తగిరి మల్లికార్జున, ప్రెసిడెంట్ ఎం.ఎన్ షాహిన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి భోజన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు ముందుగా నాకౌట్ కం లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు, రాత్రి సమయంలో ఫ్లడ్ లైట్ వెలుతురులో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు, కార్యనిర్వాహకులు మారుతి ప్రసాద్, పుల్లా రాఘవేంద్ర తెలిపారు.

# మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

## వైద్యాధికారి డాక్టర్ తేజస్వి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మహిళలు తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే ప్రమాదకరమైన క్యాన్సర్ లాంటి వ్యాధులను గుర్తించి, వాటికి ముందస్తు చికిత్స చేయించుకునే వెసులుబాటు ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. శుక్రవారం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమలపాడు ఉప కేంద్రంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్వి ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి అవసరమైన చికిత్స అందించారు. ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అసంక్రమిక వ్యాధులైన మధుమేహం, అధిక రక్త పీడనం, గుండె జబ్బు, ఇతర ప్రమాదకరమైన క్యాన్సర్ సంబంధ వ్యాధులకు స్క్రీనింగ్ నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ సర్దార్ వలి సంక్రమిక వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, క్షయ, కుష్టి, అతిసార వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ వైద్య శిబిరానికి హాజరైన బాధితులకు పౌష్టికాహారం, గర్భవతులు, పిల్లలకి అందించే టీకాలు పట్ల దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ సుశీల, ఏఎన్ఎం భ్రమరాంబిక, ఎం ఎల్ హెచ్ పి లు అనురాధ, భారతి, ఏఎన్ఎం లు నిర్మల, జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ సంపత్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడేకల్లులో రాష్ట్రీయ పోషణమాసం కార్యక్రమం

**పాల్గొన్న ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి, సర్పంచ్ సుశీల ఉమాశంకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి**



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గడేకల్ గ్రామంలో రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని శుక్రవారం అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సుశీల ఉమాశంకర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడంతో పాటు పోషకాహార భద్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని, బాల్య దశ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. శిశు పోషణకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి స్టాల్స్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆరోగ్యకరమైన జీవనశైలికి కట్టుబడి ఉంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నిర్వాహకులు విజయ, వనిత, భారతి, రంగమ్మ, హేమలత, లక్ష్మి, నిర్మల, మహిళా శిశుసంక్షేమ అధికారి మాధురి, యానిమేటర్ స్రవంతి,అంగన్వాడి హెల్పర్స్, ఆశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వెన్నెముక లాంటివాడు రైతు

## రైతన్నకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలో యువనేత గుమ్మనూరు ఈశ్వర్ శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గార్లదిన్నె మండలం పెనకచర్ల డాం వద్ద ఉత్తర కాలవ నుండి పామిడి మండలానికి నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తన కాలువ గేట్ వద్ద గంగా పూజ నిర్వహించి నీటిని విడుదల చేయడం జరిగింది. అనంతరం యువ నేత గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ 500 టిఎంసి సామర్థ్యం గల ఉత్తర కాలువకు శుక్రవారం 200 టీఎంసీల నీటిని విడుదల చేయడం జరిగిందని చక్కగా పంటలు పండించుకోవాలనిగుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర కాలువ జిల్లా చైర్మన్ రాజా రెడ్డి, వైస్ చైర్మన్ ఓబులాపురం వెంకటేష్ బొల్లు శ్రీనివాస్ రెడ్డి ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ, సురేష్ రెడ్డి, రామాంజనేయులు నాయక్, బొమ్మ మోహన్, రాజేష్ నాయక్, రమేష్ నాయక్, వడ్డే ఆనంద్, కాయల మహేష్, పల్లె శ్రీనివాసులు, ఓబులయ్య, కిషోర్ పామిడి మండల పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఆ ఉద్యోగి మహా మాయగాడు

**జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ.... ఈ శాఖలో అవినీతికి కేరాఫ్‌గా నిలుస్తోంది. సత్య సాయి జిల్లా ప్రధాన కేంద్రంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ అవినీతిలో మాయలు చేస్తూ నిధులన్నీ పక్కదారి పట్టిస్తూ నీరో చక్రవర్తి గా మారాడు. ప్రతి ఏడాది 10 కాదు 20 కాదు ఏకంగా రూ.40 లక్షల దాకా దిగ మింగేసినట్లు అక్కడ లెక్కలను బట్టి స్పష్టమవుతోంది.**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్

### స్టేషనరీ పంపిణీలో ఎలా అవినీతి జరుగుతుందంటే..

జిల్లాలోని అంగన్వాడి సెంటర్లకు అవసరమయ్యే స్టేషనరీ కోసం ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఏడాదికి నాలుగు సార్లు నిధులు మంజూరు చేస్తుంది. పెద్ద అంగన్వాడి సెంటరకు రూ.500 చొప్పున ఏడాదికి రూ. 2000, మినీ అంగన్వాడీలకు రూ. 250 చొప్పున ఏడాదికి రూ.1000 అందజేస్తుంది. సత్య సాయి జిల్లాలో 2206 పెద్ద అంగన్వాడి సెంటర్లు, 618 మినీ అంగన్వాడీలు ఉన్నాయి. అంగన్వాడి సెంటర్లకు రూ.4412000, మినీ అంగన్వాడీలకు రూ.618000 చొప్పున స్టేషనరీ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖనే శాసిస్తున్న సీనియర్ అసిస్టెంట్ రూపంలో ఉన్న ఆ మాయగాడు తన మాయాజాలంతో నాసిరకం స్టేషనరీ ని అందజేసి అందులో వచ్చే నిధులను నింపాదిగా కాజేస్తున్నారు.

### కొన్ని సెంటర్లకి చేరని స్టేషనరీ..

సోమందేపల్లి తదితర మండలాలకు గత ప్రభుత్వ హయాంలో ఇవ్వవలసిన స్టేషనరీని ఇప్పటికీ ఇవ్వకుండా దొబ్బేసి తర్వాత ఏడాదికి సంబంధించి నాసిరకం స్టేషనరీని అందజేసినట్లు మండలాలకు చెందిన పలువురు అంగనవాడి కార్యకర్తలు పేర్కొనడం గమనార్హం.

### జీఎస్టీకి పంగనామం..

అవినీతి అక్రమాలలో రాటుదేలిన ఈ మహా మాయగాడు జీఎస్టీకి పంగనామాలు పెట్టడంలో కూడా సిద్ధస్తుడుగా తయారయ్యాడు. స్టేషనరీ రూపంలో అంగన్వాడి సెంటర్లు కు ఇస్తున్న వస్తువులకు మాత్రం జీఎస్ కట్టలేదని ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. డూప్లికేట్ రసీదులు తయారుచేసి ప్రభుత్వానికే పంగనామాలు పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం.

ఉదాహరణకు ఒక అంగన్వాడీ టీచర్ కు కుర్చీలు కావాలి ప్రభుత్వ నిబంధన మేరకు నీల్ కమల్ కుర్చీలనే వాడాలి. ఇలా రూ.500 విలువైన వస్తువులు అందజేయాల్సిన సీనియర్ అసిస్టెంట్ కేవలం రూ.100 నుంచి రూ.150 అందజేయడం ద్వారా మిగిలే 350 రూపాయలు నింపాదిగా దోచేస్తుంటాడు

### హెూర్డింగుల ఏర్పాటులోనూ భారీగా అవినీతి మాయాజాలం....

బాల్య వివాహాలు నిషేధించాల్సిన బాధ్యత ను ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖకు అప్పజెప్పింది. ఇందుకోసం ప్రభుత్వం భారీగా నిధులు కూడా కేటాయిస్తోంది. జిల్లాలో హెూర్డింగుల కోసం ప్రభుత్వం ఒక్కో హోర్డింగ్ కు రూ.1.50 లక్ష నిధులు మంజూరు చేయగా 3 హెూర్డింగులకు అనుమతించింది. అయితే ఇక్కడ మాత్రం నాసిరకం మూడు ఫ్లెక్సీలు వేసి చేతులు దులుపుకున్నారు. ఆ ఫ్లెక్సీలు మట్టి చూస్తే మూడు ఫ్లెక్సీలకు రూ.10 వేల నుంచి 15 వేల కు మించదు. ఈ లెక్కన దాదాపు రూ.4 లక్షలకు పైగా నిధులు కాల్ చేశారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

**స్టేషనరీ పేరుతో ప్రతి ఏటా రూ.40 లక్షలు దాకా అవినీతి**

- ముందే అంగన్వాడీలతో కొనుగోలు రసీదులు తెప్పించుకొని నాసిరకం వస్తువులు అందజేత
- సోమందేపల్లి లాంటి మండలాలకు ఇప్పటికీ చేరని స్టేషనరీ
- హెూర్డింగులంటూ 3 ఫ్లెక్సీలు వేసి రూ.4 లక్షలు పైగా దోచేసిన ఘనుడు
- జిల్లా స్త్రీ శిశు సక్షేఖ శాఖలో అవినీతి సామ్రాట్ మాయాజాలం

---

# ఖతర్నాక్ కిలాడి శ్యామ్..!

## లోకేష్ శాఖకే పంగనామాలా...?

**నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమా..?**

**శ్యామ్.. స్కామ్.. బయటపడినా కాపాడుతున్నదెవ్వరు**

**సమాచార గోప్యంలో అధికారుల మర్మమేమిటి..?**





**నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ.. కోట్లకు పడగలెత్తడం మోసం కాదా శ్యామ్. చెప్పిన అబద్ధం చెప్పకుండా.. చెయ్యని తప్పిదమంటూ లేకుండా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా చూస్తున్న శాఖకే పంగనామాలు పెట్టాలని చూశావంటే నీవు ఖతర్నాక్ కిలాడి శ్యామ్.**

ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్

### యూట్యూబ్ ప్రమోషన్స్‌లో మొదటి ప్రయత్నంలోనే అంటూ దొరికిన శ్యామ్.

సెప్టెంబర్ 15వ తేదీ యూట్యూబ్ చానెల్ ప్రమోషన్స్ లైవ్ లో శ్యామ్, వారి గుమస్తాలు తన యూట్యూబ్ ఛానల్‌లో దాదాపు 25 సార్లు మేము మొదటి ప్రయత్నంలో/ మొదటి సారి డీఎస్సీ కోచింగ్ ఇవ్వడం ద్వారా ఫలితాలు సాధించామని చెప్పారు. అంటే వీరు గతంలో డియస్సికు ఎలాంటి కోచింగ్ ఇవ్వలేదనే కదా అర్థం. అంటే ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కు అయ్యి మోసము చేసి దొంగ బిల్లులు పెట్టి ప్రజాధనం కాజేశారు

### మోసపూరిత డబ్బుతో దొంగ ర్యాంకులు వేసుకుంటూ..

మోసపూరిత డబ్బుతో పాటు దొంగ ర్యాంకులు వేసుకోవడం శ్యామ్ స్పెషాలిటీ. ఎలాగా అంటే అభ్యర్థులు ఏడు సంవత్సరాల నుండి డిఎస్సీ కోసం చదువుతున్నారు. రివిజన్ చేసుకునే టైమ్ లో శ్యామ్ ముందుగానే బీసీ, కాపు, మైనారిటీ, ఈ డబ్ల్యూ ఎస్ అధికారులతో కుమ్మక్కు అయ్యి పరీక్ష తేదీలు ప్రకటించి 30 రోజులు సమయం ఉన్నపుడు రూ.600 కోచింగ్ రూ.200కే ఇస్తా అని ఆన్లైన్ కోచింగ్ కు విద్యార్థులను ఎంపిక చేయించుకొని వారికి చెత్త సర్వీసు కొంతమందికి ఇచ్చి కొంతమందికి అసలు కోచింగ్ ఇవ్వకుండానే మమ అనిపించి డబ్బు కాజేసిన ఘనాపాటి. యాప్ లో కాండిడేట్ హిస్టరీ చూస్తే తెలుస్తుంది. ఈ చెత్త క్లాసులు నచ్చక గంట కూడా క్లాసులు చూడని అభ్యర్టులు వేలమంది ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చు శ్యామ్ కోచింగ్ లో ఉన్న నాణ్యత ఏమిటో.. ఇక్కడ అభ్యర్థులు స్వతహాగా జాబ్ సాధించినా కూడా వీరికి బలవంతంగా కాల్ చేసి స్కోర్ కార్డ్స్ తీసుకుని ఆహా ఓహెూ అని ప్రచారాలు చేసుకుంటూ ఇపుడు వీరుడు శూరుడు అని చెప్పుకుంటూ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాడు.

**శ్యామ్.. స్కామ్..**
**బయటపడిన కాపాడుతున్నదెవ్వరు..**
**సమాచార గోప్యంలో అధికారుల మర్మమేమిటి..?**
శ్యామ్ స్కామ్.. బయటపడిన కాపాడుతున్నదెవ్వరు.. సమాచార గోప్యంలో అధికారుల మర్మమేమిటి..? ఆ ఆధారాలు.. వారి వివరాలు కూడా నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందుకు తీసుకు రాబోతుంది.

---

# బస్సులు లేక ఆటోల్లో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

### రచ్చుమర్రి గంగలాపురం రోడ్ల దుస్థితి ఏమిటి

కనేకల్లు, మేజర్ న్యూస్ : బడికి పోవాలంటేనే విద్యార్థులు విలవిలాడుతున్న పరిస్థితి కనేకల్ మండలం పరిధిలోని గంగలాపురం రచ్చుమర్రి కొత్తపల్లి ఆది గాని పల్లి గ్రామాలకు ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వలన గతంలో ఉన్న ఒక్క బస్సు కూడా కోల్పోయారు. దీని వలన ఆటోలపై ఆధారపడి గ్రామాల నుండి మండల కేంద్రం అనేక లకు చదువుకునేందుకు విద్యార్థులు నానా తంటాలు పడుతూ ప్రాణాలు అరచేత్తో పెట్టుకుని ఒక ఆటోలో 25నుండి 20మంది విద్యార్థులు మండల కేంద్రం దగ్గర రావలసిన పరిస్థితి ఏర్పడింది. ఆటోలపై ప్రయాణించడం ద్వారా చెరువుగట్టుపై ఆటోలు రావలసింది, ఏదైనా ప్రమాదం జరిగితే కోలుకోని నష్టమే వాటిల్లుతుంది ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న రచ్చ మర్రిఆదిగానపల్లి కొత్తపల్లి గంగలాపురం గ్రామాల రోడ్లు మాత్రం దుస్థితి మారలేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం ఒక బస్సు తిరిగిలా చేయాలని రోడ్లు బాగు చేయాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.



## పురంలో స్వచ్ఛత హీ సేవా 2025 వారోత్సవాలు ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో నేతాజీ మునిసిపల్ హై స్కూల్ నందు స్వచ్ఛత హీ సేవా 2025 వారోత్సవాలు కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఈ స్వచ్ఛత హీ సేవా 2025 వారోత్సవాలు శుక్రవారం నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతాయన్నారు. ప్రతి ఇంట్లోనూ, బయట చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారంను ఉంచకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన హిందూపురాన్ని, స్వచ్ఛ హిందూపురంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. అందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, టీడీపీ నాయకులు మురళీ, మోదా శివ, చైతన్య, పాఠశాల హెచ్ఎమ్. రమణ, మూర్తి, హెల్త్ అసిస్టెంట్ కేశవ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## జక్కంపూడి రాజాను కలిసిన ఎంఎస్ఎస్ సాదక్‌వలి

### ఆయనకు ఘనంగా సన్మానం



అనంతపురం, మేజర్ న్యూస్: సెప్టెంబర్ 19 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజాను ఎం ఎస్ ఎస సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ఎస్ సాధిక్ వలి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహాలక్ష్మి శ్రీనివాస్ నివాసానికి చేరుకున్న జక్కంపూడి రాజాను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి దంపతులు ఎంపీటీసీ మహబూబ్బి ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నగర ఉపాధ్యక్షుడు రామ్మూర్తి, అక్కమ్మ, వెంకటరాముడు, పరంధామ, ఎం ఎస్ ఎస్ షేక్ షా వలి ఎం ఎస్ ఎస్ షాషావలి, పరందామ, వెంకటేష్‌ఈ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన



కొత్తచెరువు, మేజర్ న్యూస్: నేటి యువత భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే క్రమంలో, కొత్తచెరువు ఇన్స్పెక్టర్ జి మారుతి శంకర్ శుక్రవారం ఉదయం కొత్తచెరువు మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సవాళ్లు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ ?సమావేశంలో సిఐ మారుతి శంకర్ డయల్ 100, పోక్సో చట్టం, మహిళలపై జరిగే నేరాలు వంటి కీలక అంశాలపై వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎస్వీ డిగ్రీ కళాశాలలో వాణిజ్యోత్సవ్-2కె25

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్ వి డిగ్రీ,పిజి కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో వాణిజ్యోత్సవ్-2కె25 కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై మాట్లాడుతూ వాణిజ్యం, మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం కంప్యూటర్ సైన్స్ ప్రాధాన్యం గురించి వివరించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు మా కళాశాల ఎల్లప్పుడూ విభిన్న అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నుండి మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డా. ఎం.ఎస్.ఆర్. అంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన విద్యార్థులు ఎంటర్‌ప్రెన్యూర్స్ అవ్వాలని, స్వయం ఉపాధి ప్రారంభించి ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ప్రోత్సహించారు. ప్రిన్సిపల్ పి.ఎన్.ఎ.వి. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ ఇటువంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. అనంతరం వివిధ డిగ్రీ కళాశాలల నుండి పాల్గొన్న విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ మరియు బిజినెస్ క్విజ్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. టి.శ్రీనివాసులు,ఏవో. శ్రీనాథ్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ హెచ్ఓడి టి. నాగలక్ష్మి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వీరమరణం పొందిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



అనంతపురం, మేజర్ న్యూస్ : దేశ సరిహద్దులు లో ప్రతినిత్యము మనకోసం కాపులకాస్తు వీర మరణం పొందిన సైనికులను, ఆపరేషన్ సింధూర్ లో మరణించిన సైనికులను, విది నిర్వహణలో నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు.కలెక్టర్ ఆఫీసులో సాయి ట్రస్టు అధ్యక్షులు డా విజయ సాయికుమార్ జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఈనెల 20వ తారీఖున మహాలయ పక్షాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కి వివరించి వారిని కార్యక్రమానికి ఆహ్వానించి పోస్టర్ ను వారిచే ఆవిష్కరించారు. ముఖ్యంగా మనకోసం మన దేశ భవిష్యత్తు కోసం ప్రాణాలు త్యాగం చేసిన వీర సైనికుల కొరకు పోలీసులు కొరకు మోక్ష నారాయణునికి ముక్తి హోమం నిర్వహిస్తున్నా మని వారికి ముక్తి ప్రసాదించాలని మోక్ష దీపాలను వెలిగిస్తున్నామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయి కుమార్ తెలిపారు.

## అనంతపురము అర్బన్, రూరల్ మండలాలకు 99,078 స్మార్ట్ రేషన్‌కార్డులు

### - అనంతపురము అర్బన్ (రూరల్ ఇన్‌చార్జ్) తహశీల్దార్ హరికుమార్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రేషన్ సరుకులను పారదర్శకంగా.. పకడ్బందీగా. పంపిణీ చేసేందుకు పాత బియ్యం కార్డుల స్థానంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం.. క్యూఆర్ కోడ్ స్కాన్‌లతో ముద్రించిన స్మార్ట్ రేషన్‌కార్డులు అనంతపురము అర్బన్, రూరల్ మండలాల్లోని 99,078 కుటుంబాలకు వచ్చాయని అనంతపురము అర్బన్ (రూరల్ ఇన్‌చార్జ్) తహశీల్దార్ హరికుమార్ తెలిపారు. స్మార్‌కార్డుల పంపిణి పై శుక్రవారం ఆయన మాట్లాడుతూ కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అనంతపురము అర్బన్‌లోని 137 చౌకదాన్య డిపోల పరిధిలో 137 చౌకదాన్య డిపోలకు 57,439, అనంతపురము రూరల్ పరిధిలోని 77 డిపోల పరిధిలో 41,639 స్మార్‌కార్డులు వచ్చాయని ఆయన తెలిపారు. ఇప్పటికే కార్డులను సచివాలయ ఉద్యోగులు, ఆయా స్టోర్ల డీలర్ ద్వారా ప్రజల ఇళ్ల వద్దకే పంపిణి చేస్తున్నారని తెలిపారు. కొత్త స్మార్ట్ రేషన్‌కార్డుల్లో పేర్లు,అడ్రస్, పుట్టిన తేదీల సవరణలు చేసుకునేందుకు ఈనెల 30 వరకు ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని..ఈ అవకాశాన్ని కొత్త స్మార్ట్ రేషన్‌కార్డులు పొందిన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ హరికుమర్ తెలిపారు.

కొత్త స్మార్ట్ కార్డులతో సెల్‌ఫోన్‌కు ఒటిపి ద్వారా రేషన్ సరుకులు తీసుకునే అవకాశం ఇప్పటి వరకు ఉన్న బియ్యం కార్డులతో ప్రజలు చౌకదాన్య డిపోలకు సరుకుల కోసం వెళ్లితే.. అక్కడ బయోమెట్రిక్‌లో వేలు ముద్రలు తీసుకోవడంలో సమస్య తలెత్తితే... రేషన్‌సరుకులు పొందడానికి వేరే అప్షన్ లేక ఇబ్బందులు తలెత్తేవన్నారు. ప్రస్తుతం పంపిణీ చేసిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులతో ఆ సమస్య లేకుండా బయోమెట్రిక్ పడకపోయినా... కార్డుదారుడు సెల్‌కు ఓటిపి నెంబరు పంపితే.. ఆ నెంబరు ఆధారంగా రేషన్‌సరుకులను ప్రజలు తీసుకెళ్లడానికి వీలుగా అవకాశం ఉందని తెలిపారు. అంతే కాకుండా స్మార్ కార్డుల్లో క్యూఆర్ కోడ్ స్కాన్ అమలు ద్వారా రేషన్ లబ్ధిదారులు చౌకదాన్య డిపోల్లో ఏ సరుకులు.. ఎన్ని కేజీలు తీసుకున్నారో.. వెంటనే మండల, జిల్లా ఉన్నతాధికారులు..రాష్ట్ర కార్యాలయానికి తెలిసిపోతుందని,దీని రేషన్ సరుకుల పంపిణి పారదర్శకంగా జరుగుతుందని ఆయన తెలిపారు.

## టిడి పల్లి గ్రామంలో పోలీసుల కార్డెన్ సెర్చ్



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల టిడి, పల్లి, గ్రామంలో పోలీసులు శుక్రవారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,ఆదేశాల మేరకు మడకశిర పట్టణ సిఐ,నగేష్,బాబు ఆధ్వర్యంలో వారి సిబ్బంది తో కలిసి కార్డెన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కర్ణాటక అక్రమ మద్యం విక్రయిస్తున్న అనుమానితులు మరియు పాత నేరస్తులు,రౌడీ షీటర్లు,ఇళ్లల్లో పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా..సీ,ఐ,నగేష్ బాబు, మాట్లాడుతూ..గ్రామాలలోని ప్రజలు అక్రమ కర్ణాటక మద్యం విక్రయాలు గుట్కామట్కా ఇతర అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడకుండా ప్రజలు అందరూ కలిసి మెలిసి ఉంటూ ప్రశాంత జీవనం సాగించాలని ,శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐ,నగేష్ బాబు తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయం సందర్శించిన లోటస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : హిందూపురం కొల్లకుంట వద్దగల లోటస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రసిద్ధి చెందిన లేపాక్షి వీరభద్ర స్వామి ఆలయం ఏకశిలా నంది విగ్రహాలను సందర్శించారు, ఆ ఆలయం ఒక జ్ఞానాన్నిచ్చే అనుభూతిగా ముఖ్యమైన స్థలాలు వీరభద్ర స్వామి ఆలయం, వేలాడే స్తంభం,రంగురంగుల చిత్రాలు. గాలిలో వేలాడే స్తంభాన్ని చూసి చిన్నారులు ఆశ్చర్య చకితులయ్యారు, భారీ నంది విగ్రహం సీతాదేవి అడుగులు, చిత్రాలు, ఉద్యానవనాలు, ఆలయం మొత్తం కలియ తిరిగి చిన్నారులకు ఆలయ విశిష్టత విశేషాలు నిర్మాణం గురించి అన్ని విషయాలు ఉపాధ్యాయులు వివరించారు.

## డాక్టర్ అబ్దుల్ కలాం క్రికెట్ టోర్నమెంట్‌లో టీమ్ స్పిరిట్ జట్టు విజయం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో స్థానిక ఎంజిఎం క్రీడా మైదానంలో నాలుగు రోజుల నుండి నేటి వరకు మొత్తం 16 జట్లతో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైనది. 16 జట్లలో నేడు ఫైనల్ కి రెండు జట్లు పోటీలో నిలిచాయి. అందులో సీపీఐ స్టార్ట్ జట్టు, టీమ్ స్పిరిట్ జట్టు పాల్గొనగా, టీమ్ స్పిరిట్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీమ్ స్పిరిట్ టీమ్ 10ఓవర్లతో 131/1 పరుగులు, సీపీఐ స్టార్ట్ టీమ్ 82/8 పరుగులు తీసినారు. అందులో టీమ్ స్పిరిట్ టీమ్ విన్నర్ గా నిలిచారు. గెలిచిన విన్నర్ టీమ్ స్పిరిట్ టీమ్ కు రూ.25000లు నగదు బహుమతి, రన్నర్ గా నిలిచిన సిపిఐ స్టార్ట్ టీమ్ కు రూ.12500లు నగదు బహుమతి , ట్రోఫీ లను అందజేసారు క్రీడా



స్ఫూర్తితో ఆడాలని ఇరువురి జట్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి డైరెక్టర్ చంద్ర మోహన్ యాదవ్, ఆర్గనైజర్లు మక్బూల్ భాషా, షాహిద్, తౌసిఫ్, ఇరు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో భారీ వర్షాలు..

**పొంగిపొర్లుతున్న పరగోడు డ్యాం చిత్రావతికి జల కళ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా కర్ణాటక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఎగువ ప్రాంతం నుండి చిత్రావతి నదికి నీరు చేరుతుండడంతో పాటు కర్ణాటక ప్రాంతంలోని పడగోడు డ్యాం నిండి పొంగి ప్రవహిస్తుండడంతో చిత్రావతి నదికి జలకళ సంతరించుకుంది. దీంతో రాత్రి నుండి చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ సందర్భంగా చిలమత్తూరు, గోరంట్ల, పుట్టపర్తి, బుక్కపట్నం మండలాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తో పాటు రెవెన్యూ అధికారులు, పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. గోరంట్ల చిత్రావతి నది పొంగి ప్రవహిస్తుండడంతో కోనేరు పూర్తిగా నిండి, గంగమ్మ దేవాలయం సగం పైగా నిండి నది ప్రవహిస్తోంది. దీంతో చిత్రావతి నదిని తిలకించేందుకు ప్రజలు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అయితే చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో వ్యవసాయ పంటలు సాగు చేస్తున్న రైతులు నీటి ప్రవాహం తగ్గేంతవరకు వెళ్ళరాదని రైతులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరించారు.

# మహిళలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించరాదు

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మహిళలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ ఉండరాదని, అలా ఉన్నచో అనేక రకమైన అనారోగ్యాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్యమైన మహిళలు బలమైన కుటుంబం గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఈ కార్యక్రమం నందు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మరియు గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకి ఏ సేవలు అందుతాయో వివరించారు. అలాగే వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు కిషోర్ బాలికల ఆరోగ్య పరీక్షలు గురించి, మానసిక వైద్య సేవలు గురించి ప్రజలకు సవివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు డాక్టర్ తో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పీలు, హెల్త్ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు గుత్తా సూర్యనారాయణ, రామ్మోహన్, జయప్రకాశ్ రెడ్డి, ఎర్రి స్వామి, కేశవరెడ్డి, దామోదర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ దివస్..

**జాబిలి చాంద్ భాష కు హిందీ ఉపాధ్యాయుల ఘన సన్మానం**



**రొద్దం, మేజర్ న్యూస్ :** స్థానిక కోగిర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హరికిరణ్ అధ్యక్షతన ఘనంగా హిందీ దివస్ జరిగింది. ఈ సభలో దాదాపుగా జిల్లా నలుమూలల నుండి సీనియర్ హిందీ ఉపాధ్యాయులు 30మంది హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవి, రచయిత, సామాజిక సేవ కార్యకర్త, ఉపాధ్యాయుడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత అయినటువంటి జాబిలి చాంద్ భాష ను హిందీ ఉపాధ్యాయులు అందరూ ఘనంగా సన్మానించారు. జాబిలి ఒక కవిగా, ఒక ఉపాధ్యాయుడిగా, సమాజ సేవా కార్యకర్తగా విద్యార్థుల్లో దేశభక్తిని, పర్యావరణ పరిరక్షణే కాకుండా పాఠశాల అభివృద్ధిలో పాల్పంచుకుంటూ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసినటువంటి జాబిలి నిజంగా ఉపాధ్యాయులందరికీ ఆదర్శమని హిందీ ఉపాధ్యాయులు యాస్మీన్, తౌహీర, సార్లు, ప్రసన్న, గ్రేవీ, షాహిన్, శ్రీనివాసులు కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు హరికిరన్ మాట్లాడుతూ హిందీ భాషా బోధనే కాకుండా హిందీ భాషలో పిల్లల్ని అద్భుతంగా తీర్చిదిద్దుతూ హిందీ భాషలోనే పిల్లలు ఈరోజు వ్యాఖ్యానం చేయడం హిందీ భాషలో ఉపన్యాసాలు, హిందీ పాటలు పాడటం చూస్తుంటే విద్యార్థులను ఎంతలా తీర్చిదిద్దాడో మనం కళ్ళారా చూస్తున్నాము. మాకందరికీ ఒక గర్వ కారణం అని అన్నారు. విద్యార్థులే వ్యాఖ్యానం చేస్తూ హిందీ దివస్ ను జరిపారు. హిందీ భాషలోనే ఉపన్యాసాలు ఇస్తూ, హిందీ బాలగేయాలతో సభను ఉల్లాసభరితంగా మార్చారు. హిందీ బాషా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. విద్యార్థులందరికీ లడ్డూలు పంపిణీ చేశారు.

# ఆర్డిటికి ఎఫ్ సిఆర్ఏ పునరుద్ధరించాలి

**- తహశీల్దార్ కు భీమ్ రావు యువజన సంఘం విజ్ఞప్తి**



రాప్తాడు మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో 50 సంవత్సరాలు పైగా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా విశేష సేవలు అందించిన ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరించాలని రాప్తాడు మండల త హసిల్దార్ కు భీమ్ రావు యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కటిక జయరాం మాట్లాడుతూ గత యాభై సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో దళిత, గిరిజన, అణగారిన కులాల అభివృద్ధి కోసం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్థాపించిన ఆర్.డి.టీ సంస్థ జిల్లా గ్రామీణ ప్రాంతాలలో అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చిన సంస్థ కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ నిలుపుదలతో .. నిధులు రాక ప్రజలకు సేవలు అందించడంలో దూరమవుతుందన్నారు ఆర్డిటి ఒక క్రిస్టియన్ సంస్థ అని, మత ప్రచారం జరుగుతున్నట్లుగా అభియోగాలు వేసి నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు బూచి చూపించి ఫారిన్ నిధులు ఆపేయడం సరైంది కాదన్నారు.

2001 సంవత్సరంలో గుజరాత్ భూకంపం సంభవించిన సమయంలో గుజరాత్ కచ్, భుజ్, ప్రాంతాల్లో ఆర్.డి.టి స్వచ్ఛందంగా సేవ సేవ చేశారని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో లక్షలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని ప్రధాన మంత్రి, హోం మంత్రి లు స్పందించి ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కటిక జయరాం, ప్రధాన కార్యదర్శి నాగప్ప,ఉపాధ్యక్షుడు బాల నాగేంద్ర,ఓబులేసు,ముత్యాలు, రమేష్, ఉమా మహేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన కుటుంబం కోసం పౌష్టికాహారం తీసుకోవాలి

**-ఐసిడిఎస్ అధికారి శ్రీదేవి**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన కుటుంబం కోసం మహిళలందరూ కుటుంబ సభ్యులకు ప్రతిరోజు పౌష్టికాహారం అందేలా చూసుకోవాలని ఐ సి డి ఎస్ అధికారి శ్రీదేవి మహిళలకు సూచించారు . శుక్రవారం మండల పరిధి లోని హంపాపురం గ్రామంలో వైద్యాధికారి శివకృష్ణ ఆధ్వర్యంలో ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ అధికారి శ్రీదేవి , సర్పంచ్ లక్ష్మీదేవి హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకొనేలా జాగ్రత్తలు వహించాలని మహిళలకు తెలిపారు . అనంతరం మహిళలకు గర్భిణీ స్త్రీలకు వైద్యాధికారి శివకృష్ణ ప్రత్యేక పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవికుమార్ ,స్థానిక నాయకులు ప్రతాప్ నాయుడు , ధనలక్ష్మి , ప్రాజెక్ట్ సిబ్బంది వెంకట్ , అంగన్వాడి కార్యకర్తలు, ఆశలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరంగా పనిచేయాలి

**- రూరల్ ఎస్సై శ్రీనివాసులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతల విషయంలో చట్టపరంగా తమ విధులను నిర్వర్తించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో గల శాంతి భద్రతల సమస్యలపై వారు చర్చించారు. అలాగే మహి ళలపై జరిగే నేరాల విషయంలో ముందస్తుగా తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. గ్రామాలలో మహిళలను వేధించే ఆకతాయిల పైన ప్రత్యేక నిఘా ఉంచి వారి యొక్క సమాచారాన్ని ఎప్పటికప్పుడు మాకు తెలియజేయాలని తెలిపారు. అట్టివారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.

# గోరంట్ల ఇంచార్జ్ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల ఇన్చార్జ్ ఎంపీడీవో గా నరేష్ కృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు, ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న ఎంపీడీఓ నరేంద్ర కుమార్ కు డీడీఓగా పదోన్నతి పై డోన్ కు బదిలీ కావడంతో పెనుకొండ ఎంపీడీవో నరేష్ క్రిష్ణ కు గోరంట్ల ఇంచార్జి బాధ్యతలు అప్ప గిం చారు. దీంతో ఆయన బాధ్యతలు చేప ట్టా రు. ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# గొర్రెల మందపై చిరుత దాడి

**30 గొర్రెపిల్లల మెడలు కొరికి చంపిన చిరుత**

**రూ.2లక్షల నష్టపోయిన యజమాని**



**కళ్యాణదుర్గం,మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామ నివాసి చెన్నక్క కుమారుడు బి.మహేంద్ర కి చెందిన గొర్రెల మందపై శుక్రవారం చిరుత దాడి చేసింది. నాలుగు నెలల వయసు కల గొర్రె పిల్లల మెడలను కొరికి తిన్న చిరుత అక్కడి నుండి పరారైంది. గొర్రెల యజమాని గొర్రెలమంద దగ్గరికి వచ్చి చూడగా 30 గొర్రె పిల్లలు మృతి చెందిన దృశ్యాన్ని చూసి బోరున విలపించారు. దసరా పండుగ కి గొర్రెపిల్లలు (బొడుగలు ) అమ్మకాలు జరిపి ఉంటే రూ.2 లక్షలు వచ్చేవని గొర్రెల యజమాని మహేంద్ర వాపోయాడు. రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు తనకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరుతున్నాడు.

# బాధిత దంపతులను పరామర్శించిన ధర్మతేజ

**మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకెళ్లేందుకు ఆర్థికసాయం అందజేత**



**కళ్యాణదుర్గం,మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం కురాకులపల్లి గ్రామానికి చెందిన శివకుమార్, అతడి భార్య అమృతలు ద్విచక్ర వాహనంలో వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి తీవ్ర గాయలపాలయ్యి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి, ఆర్థిక సాయం అందించి, అక్కడే వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు పంపించారు.

## హిందూపురంలో దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ నిరసన



హిందూపురం మేజర్ న్యూస్:- రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం హిందూపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్ల అధ్యక్షులు చౌడప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన లోపభూయిష్టమైన సాఫ్ట్ వేర్ 2.0 విధానంపై ఆందోళన వ్యక్తం చేయడం జరుగుతుం దన్నారు. ఈ విధానం వల్ల ప్రజలు , లేఖర్లు విపరీత అసౌకర్యాలకు గురి అవుతు న్నారన్నారు. రెండు రోజుల పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడ్డుకుంటూ నిరసన చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన కొత్తచెరువు జనసేన నాయకులు



కొత్తచెరువు, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్యాంప్రసాద్ ని పుట్టపర్తి జనసేన పార్టీ ఇంచార్జి, స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మండల అధ్యక్షుడు మారియు పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ మండల అధ్యక్షులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓడిసి మండల అధ్యక్షులు ఈశ్వ ర్, బుక్కపట్నం మండల అధ్యక్షులు అల్లాడి జయరాం, కేశాపురం సింగిల్ విండో చైర్మన్ బాబయ్య, ముత్యాల కరుణాకర్, హనుమంత్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన

### – బాలికల భద్రత ప్రాముఖ్యతపై పోలీసుల ప్రత్యేక కార్యక్రమం



తనకల్లు, మేజర్ న్యూస్ : నేటి సమాజంలో బాలికలు, మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు, అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బాలికల భద్రత కోసం రూపకల్పన చేసిన శక్తి యాప్ పై అవ గాహన కార్యక్రమాన్ని మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో శ్రీ సరస్వతి విద్యాసంస్థ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు చలపతి మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎప్పుడైనా ఇబ్బందులకు గురైనప్పుడు వెంటనే శక్తి యాప్ ద్వారా సహాయం పొందవచ్చని, ఒక బటన్ నొక్కగానే సమీపంలోని పోలీసు సిబ్బంది సహాయక చర్యలు ప్రారంభిస్తారని వివరించారు. చైర్మన్ సనత్‌కుమార్, పీజీ నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శక్తి యాప్ వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సనత్‌కుమార్, కరస్పాండెంట్ పి.జి. నరేష్, శక్తి టీమ్ చలపతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీలో అభివృద్ధి పనులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని నల్లచెరువు పంచాయతీకి కే. పూలకుంట చెరువు నీటిని వనరుగా వినియోగించేవారు. పూలకుంట చెరువులో గల బోరు నందు శుక్రవారం నూతన పంప్ సెట్టును ఏర్పాటు చేశారు. నూతన పంప్ సెట్ ఏర్పాట్లు ఏవో రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కవిత, కార్యదర్శి నరేష్ సర్పంచులు పంచరత్నమ్మ, హర్షవర్ధన్ నాయుడు పరిశీలించారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లోని కాపర్ వైర్ అపహరించిన దొంగలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కురుమాల, మసకవంకపల్లి గ్రామ సరి హద్దుల్లో రైతుల వ్యవసాయ బోరు బావుల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైరును అపహకరించు కొని వెళ్లినట్లు బాధిత రైతులు రామ, మోహన్, శ్రీనివాసులు శుక్రవారం నల్లమాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యా దు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవ సాయం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, తమ వ్యవసాయ బోరుబావులు వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్లను ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో దొంగలించడం జరుగుతుందన్నారు. పోలీసులకు తెలిపిన స్పందన కరువైందని బాధితులు విద్యుత్ శాఖ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దొంగలిస్తున్న వారిని గుర్తించి వెంటనే వారిని అరెస్ట్ చేసి చర్యలు చేపట్టాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం ఇక్కడ నిర్వహించవద్దు

### – ఆ ఉద్యోగిని అడ్డంకి.. అవాక్కయిన ఆరోగ్య సిబ్బంది

### – దిక్కుతోచని స్థితిలో కార్యక్రమం వేరే చోటికి మార్పు...!

నల్లచెరువు, మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు చేరులో తమ గ్రామస్థాయి లో నిర్వహిస్తున్న స్వస్థినార్ స్వస్థక్ పరివార్ అభియాన్ కార్యక్రమం మండల పరిధిలోని పి కొత్తపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహించేందుకు ఒకరోజు ముందుగానే ఆరోగ్య సిబ్బంది అన్ని ఏర్పా ట్లు చేపట్టారు. కార్యక్రమాన్ని ప్రారంభించే సమయంలో ఆ కార్యదర్శి ఇక్కడ కార్యక్రమాన్ని నిర్వహించుటకు వీలు లేదు ఇక్కడి నుండి వెళ్ళిపొండి అని హుకుం జారీ చేశారు. ఆరోగ్య సిబ్బంది అప్పటి కప్పుడు ఆర్ డి టి భవనం కాంపౌండ్ ఆవరణం లో నిర్వహించామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆ కార్యదర్శి అడ్డుకొని ఆరోగ్య సిబ్బందిపై చిందులు వేయడం ఏంటని, ప్రజా అవసరాల నిమిత్తం చేపట్టిన కార్యక్రమాలు తనకు నచ్చవా అంటూ ప్రజలు గుసగుసలాడుతున్నారు. దిక్కుతోచని స్థితిలో ఆర్డిటి భవనం కాంపౌండ్ ఆవరణం లో సదుపాయాలు లేని చోట స్వస్థినార్ స్వస్థక్ పరివార్ అభియాన్ కార్యక్ర మాన్ని అధికారులు చేపట్టారు. ఆరోగ్య శిబిరంలో భాగంగా 52 మందికి



చికిత్స లు,15 గర్భవతులకు, 6 మంది కిషోర్ బాలికలకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం జరిగిందని, వైద్యా ధికారిని కల్పన తెలిపారు. ఒకరోజు ముందు నుండి చేపట్టిన కార్యక్రమం ఏర్పాట్లు వినియోగం లోకి లేకపోవడంతో మండల స్థాయి అధికారులు ప్రజలు అసహనం కు గురయ్యారు. ఉచిత ఆరోగ్య శిబిరం లో సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ, సూపర్వైజర్ జయమ్మ, ఆరోగ్య సూపర్వైజర్లు సుధాకర్, రెడ్డమ్మ, యూనియన్ గీత, ఎమ్ యల్ హెచ్ పి ఓ గీతా, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పోషణ మహా కార్యక్రమంపై అవగాహన



కదిరి, మేజర్ న్యూస్ : పౌష్టికాహార మహోత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణం లోని చావడి సమీపాన ఉన్న అంగన్వాడి మెర్జ్ సెంటర్ నందు పోషణ మహా కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలలో నూనె తక్కువగా వాడాలని, గర్భవ తులు బాలింతలకు సూచించారు. పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడి కార్యక ర్తలు సమీనా, సాయిలక్ష్మి, మాధవి లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయాలు, పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు పోలీస్ స్టేషన్‌లో పోలీసులు అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనే వ్యక్తులకు కొత్తచెరువు సి. ఐ మారుతి శంకర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. కొత్తచెరువు సి.ఐ ఆధ్వర్యంలో ఉదయం పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లు, మహిళల పై నేరాలకు పాల్పడినవారు, అలాగే పోక్సో కేసులలో ఉన్న నిందితులను పిలిపించారు. గతంలో నేరాలకు పాల్పడి షీట్ ఓపెన్ అయిన వారందరినీ పిలిచి, భవిష్యత్తులో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా ఉండాలని గట్టిగా హెచ్చరించారు. అదేవిధంగా నేరాల వల్ల సమాజానికి కలిగే నష్టాన్ని వివరించారు. భవిష్యత్తులో చిన్న తప్పు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి అందరూ భాగస్వాములు కావాలి

### – ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి



తనకల్లు, మేజర్ న్యూస్: మండలంలోని గోల్లవారిపల్లి సచివాలయంలో శుక్రవారం రాష్ట్రీయ పోషణ మాసోత్సవం భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లా డుతూ ఆరోగ్య సమస్యలు లేని జీవితం కోసం సమతుల్య ఆహారపు అలవాట్లు అవసరం అని, అందులో స్త్రీలతో పాటు పురుషులూ భాగస్వాములవ్వాలి సూచించారు. మహిళ ఆరోగ్యం బాగుంటే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే ప్రభుత్వం మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం చేపట్టిందని తెలిపారు. రు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, వైద్య సిబ్బంది వెంకటరమణ, శాంతి, మహేశ్వరి, ఉమాదేవి, అంగన్వాడి కార్యకర్తలు రజిత, స్వరూప, సుగుణ, సులోచన తస్లీమ్ గౌసియా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లుమరి రైతు సేవ కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ..



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలం కల్లుమర్రి రైతు సేవ కేంద్రంలో మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కల్లుమరి,నాగరాజు,ఏవో,తిమ్మప్ప ఆధ్వర్యంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రైతులకు యూరియా, బస్తాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కృష్ణమూర్తికి ఘనంగా సన్మానం



కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా కదిరి తెలుగుదేశం పార్టీ నాయకులు బంగారు కృష్ణమూర్తికి రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ గా నియమించడం జరిగింది. శుక్రవారం నల్లచెరువు, కదిరి మండలంలోని కొలేపల్లి కి చెందిన వడ్డెరలు బంగారు కృష్ణమూర్తిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆపై బంగారు కృష్ణమూర్తికి దృశ్శాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగేష్, వెంకటేష్, రాజేంద్ర, రవి, శివ, చిన్న, నారాయణ స్వామి, మునెప్ప, విజయ్, గంగా, చౌడప్ప, హరి, గంగన్ తదితరులు ఉన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా పెనుగొండకు బయలుదేరిన వైఎస్ఆర్సిపి నాయకులు

మడకశిర మేజర్ న్యూస్:గత వైసిపి ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్ఆర్సిపి,మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి,నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజు పెనుగొండలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి తరలివెళ్లే సందర్భంగా..మడకశిర పట్టణంలోని మహర్షి వాల్మీకి,విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పెనుగొండకు నాయకులు బయలుదేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈరలక్కప్పతో పాటు. నాయకులు సతీష్,ఓం కుమార్,నవీన్ కుమార్, నరసింహప్ప,దుర్గప్ప,సుధీర్ రెడ్డి, మణికంఠ హరీష్ యాదవ్ రాజశేఖర్,బి,సుధా, సైపుల్ల,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.



### తాడిపత్రి మునిసిపాలిటీ రాష్ట్ర చిత్రపటంలో నంబర్ వన్ గా నిలిచింది..

# 'తాడిపత్రి'పరువు ప్రతిష్టకు భంగం కలిగించవద్దు..!

## - మీడియా ప్రతినిధులకు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ హితవు

తాడిపత్రి, మేజర్ న్యూస్: 'తాడిపత్రి మున్సిపాలిటీ రాష్ట్ర చిత్రపటంలో నెంబర్ వన్ గా నిలిపిన ఘన చరిత్ర మాది.. ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో మేము పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు.. అభివృద్ధిలో ఇప్పటికే తాడిపత్రి మున్సిపాలిటీ ఎన్నో అవార్డులు సాధించింది... రాష్ట్రం యావత్తు తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధిని కొనియాడుతోంది.. ఇలాంటి పరిస్థితుల్లో తాడిపత్రిని అప్రతిష్ట పాలు చేయడానికి గాని... పరువుకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించొద్దు.. అసత్య కథనాలు ప్రచురించొద్దు'.. అంటూ మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ స్థానిక మీడియా ప్రతినిధులకు హితవు పలికారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం తాడిపత్రి మున్సిపాలిటీ రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల కన్నా అభివృద్ధి, ప్రగతి అంశాల్లో అడ్వాన్స్ గా ఉంది.. రాష్ట్రం యావత్తు దృష్టి ఇక్కడే ఉంది అని ఇక్కడి అభివృద్ధి ప్రగతి అంశాలను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి ఇక్కడికి వస్తున్నారు. రెండు డ్రైవింగ్ స్కూళ్ల యాజమాన్యాలు త్వరలో ఇతర దేశాల నుండి తాడిపత్రి కి రానున్నాయి..ఈ విషయం మీకు తెలియదా..? పదే పదే తాడిపత్రిలో 'టెన్షన్ టెన్షన్' అంటూ కథనాలు ప్రచురించవద్దని ఆయన స్థానిక విలేకరులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, జేసీ పవన్ రెడ్డి 24 గంటలు శ్రమిస్తున్నారన్నారు.



గత 15 ఏళ్లుగా తన కుటుంబం తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధికి చేసిన కృషిని, జరుగుతున్న అభివృద్ధిని ఎందుకు పత్రికలు గుర్తించడం లేదో అర్థం కావడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీలోని 127 మున్సిపాలిటీలలో ప్రభుత్వం స్టార్ రేటు నిర్ణయించింది. అందులో తాడిపత్రి మున్సిపాలిటీకి 8 స్టార్ రేట్లు వచ్చాయని,ఏపీలోనే తాడిపత్రి మున్సిపాలిటీకి మంచి గుర్తింపు లభించిందని అన్నారు. స్థానిక మీడియా ప్రతినిధులు ఇప్పటికైనా తాడిపత్రి మున్సిపాలిటీ పరువు ప్రతిష్టలకు అగౌరవం కలిగించే విధంగా కథనాలను రాయొద్దని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు. 2007లో జమిళ్ స్టీల్, యూఏఈ (యునైటెడ్ అరబ్ ఏమీరేట్స్) దేశపు ప్రైవేట్ కంపెనీ వారితో సంప్రదింపులు జరిపి స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, తిరుపతి బ్రాంచ్ నందు రూ.98 లక్షల ఆదేశ కరెన్సీగా మార్చి పంపించడం జరిగినది అన్నారు.

2008 సం.లో సంబందించిన మెటీరియల్ షిప్ ద్వారా (సముద్ర మార్గమున తప్పించి అక్కడ నుండి కంటేనర్స్ ద్వారా తాడిపత్రికి తే ప్పించడం జరిగినది అన్నారు.

2009 సం. జనవరి నెలకు జేసీ నాగలక్ష్మమ్మ మునిసిపల్ మెమోరియల్ మార్కెట్, దివాకర్ మునిసిపల్ ఆడిటోరియం, గాంధీనగర్ మినీ కూరగాయల మార్కెట్ పూర్తీ అయినందున 26 ఫిబ్రవరి 2009న అప్పటి కీ.శే. ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగినదిఅని తెలిపారు.

సెప్టెంబర్ 19 - 21 న, హైదరాబాద్ నందు జరుగబోయే ఆకర్ ఎక్సహిబిషన్ వారు నిర్వహించబోయే టెంట్ డెకొర్ ఈవెంట్ కు మునిసిపల్ సిబ్బంది వెళ్ళడం జరుగుచున్నది. ఇదే మాదిరిగా పట్టణంలోని పెన్నా నది ఒడ్డున జాయ్ పార్కు పక్కలో జమిళ్ స్టీల్ తో అధునాతనమైన షాపింగ్ కాంప్లెక్స్ కు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో త్రీ స్టార్ హోటల్ కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించి కార్యాచరణ మొదలు పెడుతున్నామని అన్నారు.

## "నేటి దినపత్రిక సూర్య" ఎఫెక్ట్..

### ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి పై కలెక్టర్ ఆగ్రహం

#### - ఆయన అవినీతి అక్రమాలపై సీరియస్ - విచారణ అధికారినిగా ఆర్జెడి రోహిణి



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ అవినీతి అక్రమాలపై నూతన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన అవినీతి అక్రమాలపై సీరియస్గా పరిగణించిన కలెక్టర్ తక్షణమే విచారణకు ఆదేశిం చారు. విచారణ అధికారినిగా కర్నూలు ఆర్ జెడి రోహిణినీ ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లుగా నారాయణరెడ్డి ఆ శాఖలో ఫెవికాల్ వీరునిగా తిష్ట వేసి భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతూ స్థిరాస్తులు కూడబెట్టినట్లు తెలుస్తోంది. ఈయన అక్రమార్చన రూ.1000 కోట్లకు పైగా శిశు సంక్షేమ శాఖ ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు ఉన్నాయి. ఈయన అవినీతిపై నేటి దినపత్రిక సూర్య లో వరుస కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఈనెల 14న జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో.... అవినీతి తిమింగలం, 16వ తేదీన ఆ ఉద్యోగి బరితెగింపు... ఆరు పదుల వయస్సులో అదేమీ పాడు బుద్ధి, 19వ తేదీన ఆ శాఖలో వారిదే పెత్తనం.... వైసిపి ముసుగులో ఆ అధికారుల హల్చల్ అన్న ప్రధాన శీర్షికలు ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీంతో స్పందించిన నూతన కలెక్టర్ అవినీతి అక్రమాలపై ఆరోపణ లు ఎదుర్కొంటున్న సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి పై సమగ్రమైన విచారణకు ఆదేశించారు. ఈ విచారణ అధికారినిగా కర్నూలుకు చెందిన రీజనల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి ఏర్పాటు చేశారు. ఈమె ఒకటి రెండు రోజుల్లో విచారణ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నారాయణరెడ్డి తిమ్మిని బొమ్మిని చేయడంలో దిట్ట. తాను అవినీతి నుంచి బయటపడడానికి ఎంతటికైనా తెగించే అవకాశాలు లేకపోలేదు. అయితే విచారణ అధికారిని మాత్రం నారాయణరెడ్డి మాయమాటలకు పడిపోతారా లేదా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారా అన్నది తేలాల్సి ఉంది.

## దగ్గు మందు కోసం వెళ్లి

### " లేడీ డాక్టర్" పై మనసు పడ్డ యువకుడు

#### - పోలీసుల రంగ ప్రవేశంతో కటకటాలలోకి..



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని సిండికేట్ నగర్ లో నివాసం ఉం టున్న మోహన్ సాయి. (27) తనకు దగ్గు ఎక్కువగా రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాడు అక్కడ వైద్యం చేసిన లేడీ డాక్టర్ పై మనసు పడి ప్రతిరోజు తనను పెళ్లి చేసుకోవాలని ప్రేమించాలని వేధింపులకు గురి చేశాడు. విసిగి వేసారి పోయిన లేడీ డాక్టర్ అనంతపురం ప్రభుత్వ సూపర్డెంట్ కి ఫిర్యాదు చేయడంతో. సూపర్డెంట్ రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలియజేశారు.

### లారీకింద పడి ఇద్దరు యువకులు మృతి



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని పాములాయ్ వద్ద, కుమారు, ముత్తూ భాష ఇద్దరు యువకులు బైక్ లో అనంతపు రానికి తిరిగి వస్తూ ఉండగా లారీ కిందపడి దుర్మరణం చెం దారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రూరల్ సీఐ శేఖర్, సంఘటన స్థలంలో విచారణ చేపట్టారు బాడీలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజనల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారిగా డా.బి .జయలక్ష్మి



అనంతపురం, మేజర్ న్యూస్ : రాయదుర్గం కమ్యూనిటీ ఆసుపత్రి లో చర్మ వ్యాధుల వైద్యురాలు గా పనిచేస్తున్న డా బి.జయలక్ష్మి పదోన్నతి పై అనంతపురం జిల్లా కుష్టు , ఎయిడ్స్ , టీబీ అధికారిగా నియామకం పొంది జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి ని కలిసి జాయనింగ్ రిపోర్ట్ చేసుకోవడం జరిగింది .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కుష్టు , ఎయిడ్స్ మరియు టీబీ వ్యాధులు తగ్గడానికి ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి.హనుమంత రాయుడు**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెల కొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్డిఓ వసంత్ బాబు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు.వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు



పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు ఏ జిల్లాలో పర్యటించిన కూడా ఆ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు తమను నిలదీస్తారని వాటి పరిష్కారం అయ్యేంతవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి పవన్, గర్ల్స్ కన్వీనర్ మౌలిక, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, రజిని, సహాయ కార్యదర్శి బాలు, గోపి, నాయకులు గురు ప్రసాద్, విటల్ కార్తిక్, మను గురు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలి

**- ఏపీ యుఎస్. జిల్లా అధ్యక్షులు అమరా చంద్రబాబు.**

**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:**మధ్యంతర భృతి 30% తో పిఆర్సి కమిటీ వెంటనే నియమించాలని ఏపీయూఎస్ జిల్లా అధ్యక్షులు అమరా చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ లోని వివిధ పాఠశాలల యందు సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు ఎదుర్కొన సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ సంవత్సరం నూతనంగా తీసుకొని వచ్చిన మూల్యాంకన పుస్తకాల వల్ల బోధనకు ఇబ్బంది కలుగుతున్నదని గతంలో లాగానే పరీక్ష మూలంకరణ పద్ధతి చాలా బాగుంటుందని వారు తెలిపారు. పాత పిఆర్సి సమయం (జూలై



2023) గడువు దాటి 26 నెలలు అయినప్పటికీ కొత్త పిఆర్సి కమిటీని నియమించలేదని మధ్యంతర భృతి 30 శాతంతో పిఆర్సి కమిటీని వెంటనే నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు జిల్లా గౌరవ సలహాదారుడు అన్నం అరవింద్ ,ఉపాధ్యాయులు హర్షవర్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

**- ఆరిగెల పోతన్న హాస్పిటల్ అధినేత డాక్టర్ గణేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్, సాయి నగర్, తిరుమల లాడ్జ్ ఎదురుగా గల అరిగెల పోతన్న హాస్పిటల్ లో ఈ నెల 21వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గణేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడు తూ ఉబ్బిన సిరలు సమస్యలతో బాధపడుతున్న వారికి, అధునాతన లేజర్ చికిత్సతో సదుపాయం కలగని తెలిపారు. ఉచిత అపాయింట్మెంట్ కొరకు సెల్ నెంబర్ 9154991961 ను సంప్రదించాలని తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరుల పెన్డౌన్



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం సబ్ రిజిస్టర్ కార్యాలయ సమీపము నందు శుక్రవారం దస్తావేజు లేఖరులు నిరసన చేపట్టి పెన్డౌన్ చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన స్థానిక సంస్థల డేటాబేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సాఫ్ట్వేర్ లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ అనేది జఠిలము అవుతూ తీవ్ర జాప్యానికి గురవుతున్నదని దీనివలన ఇటు ప్రజలు, అటు దస్తావేజు లేఖరులు చాలా విలువైన సమయాన్ని వృధా చేసుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని ఈ విధానాలలో మార్పు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తూ శుక్రవారం దస్తావేజు లేఖరులు సభ్యుర్ జాఫర్ సాదిక్నకు వినతిపత్రం అందజేశారు. శుక్ర, శనివారాలలో రాష్ట్ర వ్యాప్తంగా దస్తా వేజు లేఖరులు చేసి నిరసన తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో అబ్దుల్ రజాక్, రత్నం నరేష్, ఈశ్వరప్ప, రుక్మాంగద తదితరులు ఉన్నారు.

## రైతుకు ఆత్మ ధైర్యాన్ని నింపిన ఆర్డిఓ, ఎమ్మార్వో



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన గొల్ల బొమ్మయ్య అనే రైతు గురువారం గుట్టపైకెక్కి ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి ప్రయత్నించి, పలు సామాజిక మధ్యమంలో వీడియోలు వైరల్ అయ్యాయి. రైతు ఆత్మహత్య గల కారణాలు తన పంటకు డస్ట్ ఎక్కువ వస్తుందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా, తన పొలం పక్కన ఉన్న క్రషర్ మిషన్ల వల్ల తాను వేసుకున్న పంట పై ధూళి ఎక్కువ రావడంతో ఏ పంట వేసిన చేతికి రాక మనస్థాపానికి ఆత్మహత్య చేసుకుంటానని తాను తన కూతురుతో కలిసి పక్కనే ఉన్న గుట్టపైకెక్కి నాకు న్యాయం చేయండి అంటూ ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ వీడియోని సామాజిక మాధ్యమంలో హల్ చల్ అయ్యాయి. సామాజిక మధ్యమంలో ఈ వీడియోని చూసి స్పందించిన ఆర్డీవో వసంత బాబు, తహసిల్దార్ భాస్కర్, మనస్థాపానికి గురైన గొల్ల బొమ్మలను శుక్రవారం ఆర్డిఓ కార్యాలయానికి పిలిపించి నీకు ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురావాలని, చిన్న చిన్న విషయాల్లో మనస్థాపానికి గురి కాకుండా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జీవించాలని ఆయనకి మనోధైర్యాన్ని ఆర్డిఓ వసంత బాబు, తహసిల్దార్ భాస్కర్ అండగా ఉంటామని రైతుకు ధైర్యం చెప్పి నచ్చచెప్పారు. ఉండడం వల్ల దాని నుండి వచ్చేటటువంటి దుమ్ము తమ పడ్డపై పడుతుందని ఏ పంట పెట్టిన నాకు నష్టం వాటిల్లితుందని రైతు కన్నీరు మున్నీరయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయానికి ఆర్డిఓ వసంత్ బాబు, తహసిల్దార్ భాస్కర్ పిలిపించి నీకు న్యాయం చేస్తామని అధికారులు రైతుకు ధైర్యాన్ని చెప్పి భరోసా నిచ్చారు.

## దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

**- అధ్యక్షులు జావీద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దస్తావేజు లేఖరుల సమస్యల పరిష్కారానికై ఐక్యమత్యంగా పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధ్యక్షులు జావిద్, ఉపాధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి మహేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన అనగా ఆధార్ ఓటిపి, స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్డ్ ప్రైమ్ సాఫ్ట్వేర్ లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ అనేది జటిలమౌతూ తీవ్ర జాప్యానికి గురి అవుతున్నదని తెలిపారు. అటు ప్రజలు ఇటు దస్తావేజు లేఖరులు చాలా విలువైన సమయాన్ని వృధా చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నదని తెలిపారు. సదరు విధానాలలో మార్పు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తూ ఈ నెల 19, 20 రెండు రోజులపాటు పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ రెండు రోజులు రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజులు రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఎలాంటి సేవలు అందించబడును అని తెలిపారు. కావున ప్రజలు కూడా సహకరించవలసినదిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి నాగార్జున, కోశాధికారి మల్లికార్జున, గోపి, బాలాజీ, కీర్తి, వాజిద్, సదాశివ, సుధాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిషి విద్యాలయం సృజనాత్మక విద్యకు నిలయం

**- హెడ్మాస్టర్ కరణ్ స్వరూపాసింగ్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రిషి విద్యాలయం సృజనాత్మక విద్యకు నిలయమని హెడ్మాస్టర్ కరణ్ స్వరూపాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల చేత సొంతంగా ఆర్టికల్స్, సమీక్షలు రాయడం నేర్పడం జరుగుతోందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులచే ఆదర్శ బోధన చేసే కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగిందని తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న సహర్ష్, నందన్, రిషిత, కమల్, నికిత సవిత్రులు ప్రాజెక్ట్ పద్ధతిలో ప్రత్యక్ష పాఠ్య బోధన చేసినందులకు వారికి డీన్.భాస్కర్ రెడ్డి సిఏఓ. రవీంద్ర ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో సృజనాత్మక శక్తిని వెలికి తీసేలా వారిలోని ప్రతిభ పాటనను మెరుగుపరిచేలా ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో. రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన జిల్లా అధ్యక్షుడు ఏపీ జి ఈ ఎ విబి భాస్కర్ రెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఆర్డిఓ వీఆర్వోలతో చాలా దురుసుగా గా ప్రవర్తించి వీఆర్వోలతో గుంజీలు తీయించడం జరిగినది, అందుకు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున జిల్లా కలెక్టర్ కి ఆర్డీవో పైన వినతిపత్రం ఇవ్వడం జరిగినది. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఆర్డిఓ పైన విచారణ చేయిస్తానని చెప్పడం జరిగినది. అందుకు వీఆర్వోలు చాలా ఆనందం వ్యక్తం చేశారు. వీఆర్వోల తరపున మన రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ ధన్యవాదాలు తెలపడం జరిగినది. వీఆర్వోలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి మేము అందరం కృతజ్ఞతలుగా ఉంటామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విబి భాస్కర్ రెడ్డి, పుట్టపర్తి తాలూకా అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి మరియు సెక్రెటరీ బషీర్, తాలూకా కార్యవర్గ సభ్యులు వీఆర్వోలు అందరూ పాల్గొనడం జరిగినది.

## దళితుల రణభేరి ధర్నా విజయవంతం చేయండి

**జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దళితులపై దాడులను నిరసిస్తూ ఈ నెల 24న విజయవాడలో దళితుల రణభేరి కార్యక్రమంను ఏపీ అధ్యక్షులు బందెల గౌతం కుమార్ అధ్యక్షతన నిర్వహిస్తున్న దళితుల రణభేరి కార్యక్రమం విజయవంతం చేయాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్న నేపథ్యంలో బడుగు బలహీన వర్గాలకు అండగా బీఎస్పీ ఉంటుందన్నారు. దాడులకు దౌర్జన్యాలకు నిరసనగా ఏర్పాటు చేసిన దళితుల రణభేరి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

# ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలి

- వైద్యురాలు ఆసియా

## ప్రజల కోసమే ప్రభుత్వ ఆరోగ్య వైద్య కేంద్రాలు

## అండేపల్లి, కంబదూరులో స్వస్తినారి స శక్తి పరిహార కార్యక్రమంను నిర్వహించిన వైద్యురాలు ఆసియా



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అండేపల్లి, కంబదూరు పలు గ్రామాలలో శుక్రవారం స్వస్తి నాని స శక్తి పరిహార అభియాన్ ప్రోగ్రాం వైద్యురాలు ఆసియా ఆధ్వర్యంలో నిర్వహించారు. శాసనసభ్యులు సురేంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి దినం గ్రామంలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రాథమిక వైద్య సిబ్బంది ఆరోగ్య క్యాంపులను గ్రామాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వైద్యురాలు ఆసియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా వైద్యాధికారులు ప్రజల ఆరోగ్య%శీ% పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని వైద్యురాలు ఆసియా అన్నారు. మహిళలు పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండటంతో ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆరోగ్యవంతులుగా తీర్చుదిద్దవచ్చని వైద్యురాల ఆసియా మహిళలకు ఆరోగ్యం పట్ల పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 104 చంద్రన్న సంచార వాహనం ప్రతి గ్రామానికి వస్తుందని, ఆ గ్రామంలో ఉన్న ప్రజలు ఆరోగ్య పట్ల అప్రమత్తంగా ఉండి, ఆరోగ్య సమస్యలు చంద్రన్న సంచార వాహనాల దగ్గరకు, వెళ్లి పరీక్షించుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. ఆరోగ్యం పట్ల ఇబ్బంది పడుతున్న ప్రజలు ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స కొరకు రావాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళలు చిన్నపిల్లలు, ప్రజలు పౌష్టిక ఆహారం తీసుకోవడంతో ఆరోగ్యంగా జీవించవచ్చని ఆమె ఉన్నారు. ప్రతి దినం మీ గ్రామాలలో వ్యాయమం, ధ్యానం తదితర యోగాలను చేయడంతో అనారోగ్యల బారిన పడకుండా ఉంటారని ప్రజలకు ఆమె సూచించారు. నివాసం ఉండే చోట ప్రజలు పరిశుభ్రతను పాటించి, కాచిన నీరును త్రాగడం, పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడవచ్చు అని వైద్యుల ఆసియా తెలిపారు. సీజనల్ వ్యాధుల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా ఆరోగ్య సమస్యలు ఈ గ్రామంలో ఉన్న ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలను సంప్రదించి ఆరోగ్యం పట్ల అశ్రద్ధను విడిచి, మీ ఆరోగ్యం పట్ల మీరే బాధ్యులుగా మమ్మల్ని సంప్రదించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ కమలమ్మ, సూపర్డెంట్ లీలావతి, సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ పద్మజ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఇచ్చిన హామీలు అసెంబ్లీలో చర్చించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి వాటికి తక్షణ పరిష్కార మార్గం చూపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక గడియార స్తంభం అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థుల హామీలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.6400కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సాక్షిగా హామీ ఇచ్చిన జీవో నెంబర్ 77 తక్షణమే రద్దు చేయాలని కోరారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. వసతి గృహం విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించి, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సమాఖ్య నియోజకవర్గ కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు రాజేష్, కరుణాకర్, నాయకులు లాలు స్వామి, ఖాసీం, సిద్ధిక్, మన్సూర్ వలి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ జన్మదిన సందర్భంగా గుంతకల్లు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనురాగ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కటింగ్ చేసి వృద్ధులకి బ్రెడ్లు, పండ్లను నాయకులు పంచారు. కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ పేద ప్రజల పాలిట పెన్నిధి పేద ప్రజల సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటంతో ఉద్యమాలకు ఊపిరిపోస్తూ అనంతపురం జిల్లా అభివృద్ధి చేయాలని సదుద్దేశంతో నలుమూల మండలాలను నడిపించే నాయకుడు మా పెద్దాయన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లులో అనురాగ వృద్ధాశ్రమం నందు సిపిఐ నాయకులు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. నెమ్మదస్తుడు, చల్లని చిరునవ్వు, మంచితనానికి నిలువెత్తు సాక్ష్యం, ఆత్మీయతతో కూడిన స్నేహశీలీ అయినా డి జగదీష్ పుట్టినరోజు సందర్భంగా మాతృ మూర్తులైన మీ అందరి ఆశీస్సులుతో దీవించి నిండునూరేళ్ళు జరుపుకోవాలని, మీ ఆశలు, ఆశయాల రాష్ట్ర అభివృద్ధి సాధనలో మునుముందుకు సాగుతు మీరు రాష్ట్ర స్థాయిలో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ గోపీనాథ్ సిపిఐ పట్టణ కార్యదర్శి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ప్రజానాట్యమండలి, పట్టణ కార్యదర్శి పుల్లయ్య, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఉమర్ భాష, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట నాయక్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్, ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి పరహాన్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ

గర్భిణీ మహిళలకు పోషణలో పురుషులదే బాధ్యత - సిడిపిఓ నాగమణి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** గర్భిణీ మహిళలు పౌష్టిక ఆహారము క్రమబద్ధంగా తీసుకునే బాధ్యత పురుషుల పైన కూడా ఉందని సిడిపిఓ నాగమణి అన్నారు. పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా కనేకల్ ఐసిడిఎస్ కార్యాలయం లో సిడిపిఓ నాగమణి అధ్యక్షతన పోషణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గర్భవతులను వారి భర్తలను స్థానిక కార్యాలయంలో మన కల్పించారు. యాక్టివిటీ షెడ్యూల్ ప్రకారం పోషణ మరియు సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం చెయ్యడం పురుషులకు అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యం, గర్భిణీ స్త్రీల పోషణ, శిశు సంరక్షణ కేవలం మహిళల బాధ్యతే కాదు పురుషులు కూడా ఈ ప్రయాణంలో భాగస్వామ్యం అవ్వాలని తెలిపారు. పురుషుల ఆధ్వర్యంలో పోషకాహార వంటల పోటీలు నిర్వహించారు. పురుషులకు మహిళలకు, స్థానికంగా దొరికే చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించారు. అలాగే శిశు సంరక్షణలో పురుషుల సహకారం తప్పనిసరిగా ఉండాలి, తండ్రిగా పిల్లల ఆహారం, నిద్ర, ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలకు తమ భర్తలు పోషకాహార సహాయం, ఆరోగ్య సేవలకు కుటుంబ సభ్యుల పోషణ గురించి పురుషులతో సిడిపిఓ చర్చించారు. కుటుంబ పోషణపై పురుషులు చురుకుగా పాల్గొనడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యం మెరుగు అవుతుంది, అలాగే సమాజంలో లింగ సమానత్వం కూడా పెరుగుతుంది అన్నారు. ప్రతి కుటుంబంలో ఆరోగ్య సంరక్షణలో పురుషులు తీసుకునే ప్రతి చిన్న అడుగు పెద్ద మార్పుకు దారితీస్తుంది. అలాగే పురుషులు ముందుకు వస్తే కుటుంబం కూడా ముందుకు పోతుంది అన్నారు. చిన్న పిల్లల తండ్రులు, మహిళలు గర్భిణీ స్త్రీల భర్తలు సెక్టార్ సూపర్వైజర్స్ ఈశ్వరమ్మ, శాంత కుమారి, తిరుపాల్ భాయ్, బ్లాక్ కోఆర్డినేటర్ వెంకట రంగయ్య, కనేకల్ అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళ్లిన అధికారికి వీడ్కోలు పలికిన టిడిపి నాయకులు వన్నారెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ యర్రగుంట గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా గంగాధర విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందడంతో ఆయనకు స్థానిక కార్యాలయంలో సర్పంచ్ వన్నూరమ్మ,ఎంపిడిఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్ కి వీడ్కోలు సభ నిర్వహించారు. 4 గ్రేడ్ నుండి 3 గ్రేడ్ కు పదోన్నతి పై దగ్గర కునుంపల్లి పంచాయతీ కార్యదర్శి గా బదిలీ కావడంతో వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వన్నూరమ్మ మాట్లడుతు గంగాధర్, ఇక్కడ పనిచేసినంత కాలం, సచివాలయం సిబ్బందితో, ప్రజలతో, రాజకీయ నాయకులతో, అందరికీ అనుకూలంగా అంటూ తమ విధులను సక్రమంగా నిర్వహించారని చెప్పారు. అలాగే మంచి మానవత్వం, మంచితనం మాటతీరు వలన అందరినీ ఆకట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు టీడీపీ నాయకులు వన్నారెడ్డి, కనేకల్ వైసిపి మండల కార్యదర్శి హనుమంతు, సచివాలయం సిబ్బంది, ప్రజలు పూలమాలతో సన్మానించి వీడ్కోలు పలికారు.

# ప్రజలను మోసం చేసిన ఘనత తెదేపాదే

వైసిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఉషారాణి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రజలను మోసం చేశాడని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కె ఉషారాణి అన్నారు. కనేకల్ మండల కేంద్రం నందు శుక్రవారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇల్లు తిరుగుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇచ్చిన వాగ్దానాలను పాంప్లెట్లను పంచి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి పద్మావతి, చంద్రశేఖర్ రెడ్డి, హళ్లి నాగరాజు, వేమన్న, మారెన్న, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో రైతులకు యూరియా పంపిణీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో గ్రామ రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా, డివిజన్, మండల వ్యవసాయ అధికారుల ఆదేశాలు మేరకు శుక్రవారం యూరియా పంపిణీ చేసినట్లు ఏఈఓ మురళీకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా..పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పంటల సాగుకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలకృష్ణ, పోతులయ్య, పెద్దన్న, మురళి, పాల మల్లికార్జున, రమేష్, రామచంద్ర, పూల ఓబిరెడ్డి టిడిపి నాయకులు రైతు సేవా కేంద్ర సిబ్బంది మల్లికార్జున, భరత్ ,జయచంద్ర రెడ్డి, అపర్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాలు బహిరంగ వేలం... మద్యం ధ్వంసం



**కణేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో శుక్రవారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో వివిధ మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలంపాట వేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ ఆర్ ఉమాబాయి మాట్లాడుతూ గతంలో వివిధ మద్యం కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించామని, వేలం ప్రక్రియలో మొత్తం రూ.1,14,500లు లభించగా, ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు చలాన్ రూపంలో జమ చేయడం జరిగిందని అన్నారు. అలాగే వివిధ మద్యం కేసులలో పట్టుబడిన డ్యూటీ పేడ్ లిక్కర్, నాన్ డ్యూటీ పేడ్ లిక్కర్ మరియు ఐడి లిక్కర్ కలిపి మొత్తం 63.65 లీటర్లు 30వేల రూపాయల విలువైన మద్యాన్ని ధ్వంసం చేయబడినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ ఉమా బాయి మాట్లాడుతూ మద్యం కేసులపై కఠిన చర్యలు కొనసాగుతాయని, పట్టుబడిన వాహనాలు మరియు మద్యం సరుకు చట్టపరమైన విధానాల ప్రకారం వేలం వేయడం లేదా ధ్వంసం చేయడం జరుగుతుందని తెలిపారు.

## రామసాగరం, గంగవరం గ్రామాల్లో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం కోసం సంయుక్తంగా నిర్వహిస్తున్న "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం రామసాగరం, గంగవరం గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ రిషికేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. రామసాగరం గ్రామంలో 150మందికి, అలాగే గంగవరం గ్రామంలో 160మంది వైద్య పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్నవారికి మందులు ఉచితంగా అందించడం జరిగిందని డాక్టర్లు తెలిపారు. అనంతరం డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమం చేపడుతుందని, ముఖ్యంగా స్త్రీ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే శనివారం కాలువపల్లి గ్రామంలో "స్వస్త్ నారి" కార్యక్రమం ఉంటుందని కావున గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పద్మావతి, వెంకటరమణ, సరోజమ్మ, విజయ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రె పిల్లల మృతి



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని కర్తనపర్తి గ్రామానికి చెందిన మహేంద్ర అనునతడికి సంబంధించిన సుమారు 30గొర్రె పిల్లల పై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందినట్లు రైతు మీడియాకు తెలియజేశారు. ఆ రైతుకి సుమారు ఒకటిన్నర లక్ష వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు కూడా వీరికి తగిన న్యాయం చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరారు.

## పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించిన డిప్యూటీ డిఈఓ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండలంలోని పాలవాయి గ్రామంలో శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, నాడు నేడు పనులలో నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయినటువంటి తరగతి భవనాలను తన సొంత నిధులు 50లక్షలతో పాలవాయి ఉన్నత పాఠశాల నూతన భవనాలను నిర్మిస్తున్నారు. ఈ భవనాల పనులను శుక్రవారం అనంతపురం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి బి శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎంఈఓ విజయ కుమారి, ఈ కొత్త తరగతి భవనాల పనులను పర్యవేక్షించడం జరిగినది. ట్రస్టు వారు చేసినటువంటి అభివృద్ధి పనులను అభినందించి ఎమ్మెల్యే కదా సూపర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పనులను ఎస్ ఆర్ సి ట్రస్ట్ ప్రతినిధి, బిఎస్ఎన్ఎల్ టిఏసి మెంబర్ అమరా రామ మోహన్ దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షించడం జరుగుతున్నది. ఈ పాఠశాల సందర్శించిన అధికారులు ఈ పనులన్నీ నాణ్యత ప్రమాణాలతో ఉన్నాయని, విద్యకు ప్రోత్సాహం ఇస్తున్నటువంటి ఎమ్మెల్యే, ఈ పనులకు సహకరిస్తున్న పాలవాయి గ్రామ ప్రజలకు, పాఠశాల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతనేని వెంకటేష్, పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంతరాయుడు, నైట్ వాచ్మెన్ తిమ్మరాజు, పాఠశాల శ్రేయోభిలాషి సుధాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలి..

### మాతా శిశు సంరక్షణ - పోషణ్ అభియాన్ అమలు నిర్దేశిత లక్ష్యాల మేరకు పక్కాగా జరగాలి.. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లా విద్యా శాఖలపై సమీక్షిస్తూ పేద ప్రజలకు అందాల్సిన లబ్ది అర్హులైన వారికి తప్పకుండా అందాలని, బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా విద్యా శాఖ చర్యలు తీసుకోవాలని, మాల్ న్యూట్రిషన్, పోషకాహార లోపం లేకుండా ఉండేలా మాతా శిశు సంరక్షణ ఉండేలా పోషణ్ అభియాన్ నిర్దేశిత లక్ష్యాలు అమలు అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సంక్షేమ మరియు విద్యా శాఖలతో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి భవనానికి స్థలం, ఎక్స్ సర్వీస్ మన్ లకు సంబంధించి పెండింగ్ పోస్టింగ్ అంశాలపై త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు సమన్వయంతో పని చేసి అంగన్వాడీ కేంద్రాలను దగ్గరలోని పాఠశాలల్లో ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నవి మరొకసారి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీల వివరాలను తెలపాలని సూచించారు. డీఈఓ మరియు సమగ్ర శిక్ష ఎపిసి సమన్వయంతో ఎంఈఓల సమీక్ష కలసి చేయాలని, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు ఎక్కడైనా మరమ్మత్తులకు గురి అయి ఉంటే పనిచేసేలా సంబంధిత ఏజెన్సీకి తెలిపి చర్యలు సత్వరమే తీసుకోవాలని, పాఠశాలల్లో ఇంజనీరింగ్ విభాగం పనులు, పీఎంశ్రీ సంబంధిత పెండింగ్ పనులు నాణ్యతగా చేపట్టి పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. పీఎం శ్రీ సంబంధించి 44 పాఠశాలలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ సత్వరమే తయారు కావాలన్నారు. ఆ మేరకు పనులు చేపట్టాలని సూచించారు. స్కూల్ సేఫ్టీ ఆడిట్ చేసిన మేరకు ఎక్కువ మరమత్తులు కలిగిన, శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదుల్లో పిల్లలకు బోధన చేయరాదని, ఆ మేరకు ధృవీకరించాలని తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, ఎక్కడైనా నూతనంగా మరుగుదొడ్లు అవసరమున్నట్లు గుర్తిస్తే ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల్లో నోట్ పుస్తకం నందు టీచర్ చెప్పే అంశాలు తప్పకుండా నోట్ చేసేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో, కేజీబీవీ లలో, సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగ సమయం ఎక్కువగా ఉండేలా చూడాలని తద్వారా విజ్ఞానం పెరుగుతుందని, పర్యవేక్షణ, సమీక్ష ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ స్టాచుటరీ సమావేశాలు, కార్యక్రమాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలని, వసతి గృహాల్లోని విద్యార్థులకు వసతి, విద్య, వారి విద్యా ప్రమాణాల మెరుగుదలకు పర్యవేక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచి నీరు ఉండాలని, మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, వంట గదులను శుచిగా ఉంచాలని, మెనూ మేరకు ఆహారం నాణ్యంగా అందించాలని సూచించారు. అవసరం మేరకు పంచాయతీ నుండి పారిశుధ్యానికి సంబంధించి సపోర్ట్ చేస్తామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల శాఖ ద్వారా దివ్యాంగులకు కృత్రిమ అవయవ పరికరాలు అందించడం, యుడిఐడి కార్డు లేని అర్హులైన వారికి అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల నుండి అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుగాలి తండాల్లోని ఎస్టీలకు ఆధార్, రేషన్ కార్డు తదితర కార్డులు అర్హత మేరకు పొంది ఉన్నారా అని ఒక హ్యాబిటేషన్ నందు సర్వే చేయాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గ్రామ స్థాయి వరకు సేవలు పక్కాగా అందాలని, పోషన్ ట్రాకర్ యాప్ నందు నమోదు చేసే వివరాలు వాస్తవికంగా ఉండాలని, పోషకాహార లోపంతో ఉన్న మాల్ న్యూట్రిషన్ పిల్లలు, బరువు తక్కువ గల పిల్లలు వంటి వివరాలు, వారికి అందిస్తున్న సపోర్ట్, తీసుకోవాల్సిన చర్యలు, ప్రోగ్రెస్ తదితరాలు చేపట్టాలని, నిర్దేశిత ప్రొఫార్మాలో సిడిపిఓ, సూపర్వైజర్లు సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

## బెలుగుప్పలో ఇండియా పోస్ట్ పేమెంట్స్, యాక్సిడెంట్, ఎక్స్ ప్రెస్ హెల్త్ ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం దగ్గర పోస్టల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ నవనీత్, పోస్ట్మాస్టర్ శివ, ఎంఓ మల్లికార్జున, ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున అతిథులుగా పాల్గొని యాక్సిడెంట్ ఎక్స్ ప్రెస్ హెల్త్ ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భారత ప్రభుత్వ తపాల శాఖ వారి ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు ద్వారా ఆధార్ ఏటీఎం ప్రారంభించడం జరిగిందని, పోస్టల్ లో అందించే సేవలు సేవింగ్స్ మరియు కరెంటు అకౌంట్, పోస్ట్మాన్ ద్వారా మీ ఇంటి వద్దకే బ్యాంకింగ్ సదుపాయం, కరెంటు, నీటి మరియు ఫోన్ బిల్లులు చెల్లింపులు. నెఫ్ట్, ఆర్టిజిఎస్, ఐఎంపీఎస్ చెల్లింపులు ఐఎఫ్సి కోడ్ ఐపిఒఎస్ 0000001, మొబైల్ బ్యాంకింగ్, పోస్ట్ ఆఫీస్ లో గల సంక్షేమ పథకాలు మరియు అకౌంట్లకు (ఆర్డి పిపిఎఫ్ సుకన్య సమృద్ధి) పోస్టల్ బ్యాంక్ ఐపిపిబి ఖాతా ద్వారా చెల్లింపులు, డిబిటి, వృద్ధాప్య పింఛన్లు, గ్యాస్ సబ్సిడీ, ఎం.ఎన్.ఆర్.జి.ఏ పేమెంట్స్ మరియు స్కాలర్షిప్, రైతు భరోసా, పిఎం కిసాన్, సమ్మన్ యోజన పేమెంట్స్ పోస్టల్ బ్యాంక్ ( ఐపిపి బి ఖాతా ద్వారా పోస్ట్ మాన్ దగ్గర లేదా పోస్ట్ ఆఫీస్ దగ్గర పొందవచ్చన్నారు) అలాగే హెల్త్ఇన్సూరెన్స్ కింద ఒక సంవత్సరానికి కేవలం 755 రూపాయలతో 15 లక్షలు భీమా పొందే సౌకర్యం మరియు సంవత్సరానికి 550 రూపాయలతో 10 లక్షల బీమా సంవత్సర కాలానికి అందుబాటులో ఉందని ఇన్సూరెన్స్ కి వయసు పరిమితి 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలు ఉండవలెను అన్నారు ఈ ఇన్సూరెన్స్ను ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాల సిబ్బంది ఉమ్లా నాయక్, వన్నూరు స్వామి, సదానంద, శివానంద, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి చందన లక్ష్మం పల్లి గ్రామం సచివాలయ ఆవరణ యందు శుక్రవారం వైద్యులు అప్పయ్య సిడిపిఓ సాజిదా బేగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సాజిదా బేగం వైద్యులు అప్పయ్య మాట్లాడుతూ స్థూలకాయం నివారణకు, చక్కెర, నూనె వినియోగం తగ్గించాలని, బాల్య దశ సంరక్షణ, విద్య, శిశు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, స్థానికానికి మద్దతు, గ్రామీణ శక్తికి మార్గం పోషణకు బలమైన పునాది సమన్వయ చర్యలు, డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణ బలమైన అడుగు అని తదితర అనేక విషయాలను ప్రజలకు విసదీకరించారు. ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి పునాదని, నెల రోజులు జరిగే ఈ కార్యక్రమానికి క్యాలెండర్ ప్రకారం ప్రతిరోజు ఒక్క పని చొప్పున చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అప్పయ్య, వైద్య సిబ్బంది షబ్బీర్, షాహిదా బేగం, అంగన్వాడి సూపర్వైజర్లు షంషాద్ బేగం , అంగన్వాడీ కార్యకర్తలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎన్నో ఏళ్లుగా గుంతల రోడ్డుతో ఇబ్బంది పడ్డ ప్రజలకు రూ.1.20కోట్లతో తారు రోడ్డు

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండలంలోని వేపులపర్తి నుంచి పోలేపల్లి వరకు ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో తారు రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. గత జులైలో సుపరిపాలలో భాగంగా ఈ రోడ్డు నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే సురేంద్రబాబు భూమి పూజ చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న ఈ రోడ్డుని రెండు నెలల్లో నిర్మాణం చేయటం వలన స్థానిక ప్రజలు ఎమ్మెల్యే సురేంద్రబాబు కి ధన్యవాదాలు చెబుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### – డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీలో ప్రజల నుంచి ఇంటి, నీటి, చెత్త పన్ను వసుళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కక్కలపల్లి కాలనీ పంచాయతీ కార్యాలయంలో గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లాతో కలసి సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడు మాట్లాడుతూ పంచాయతీలో అన్ని రకాల పన్నుల వసూళ్ల ను వంద శాతం వసూలు చేయాలని... నిర్లక్ష్యం వద్దని.. జిల్లా ఉన్నతాధికారుల నుంచి ప్రతిరోజు రిపోర్ట్ అడుగుతున్నారని, వేగం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వంద శాతం పన్నులను వసూలు చేయాలి : డిడిఓ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రకాల పన్నుల వసూళ్లలో వంద శాతం పూర్తిచేయాలని అనంతపురం డిడిఓ శివలీల సూచించారు. అనంతపురం అర్బన్ పరిధిలోని నారాయణపురం పంచాయతీ కార్యాలయంలో ఆమె పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిడిఓ పంచాయతీలలో పన్నుల వసుళ్ళ లక్ష్యాలు, ఇంతవరకు ఎంత శాతం వసూలు చేశారు, ఇంకా ఎంత పెండింగ్లో ఉంది అనే విషయాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంతోనే పంచాయతీలలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, నిర్వహణ, శానిటేషన్ కార్మికుల వేతనాలు ఇవ్వడం జరుగుతుం దని...వంద శాతం పన్నుల వసూళ్లలో లక్ష్యాలను చేరుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, హిదయతూల్లా, సచివాలయ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన దళిత నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఓ ఆనంద్ ను జిల్లా దళిత నాయకులు శుక్రవారం ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, రాయలసీమ జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుల అక్కులప్ప,ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర కార్యదర్శి మీనుగ రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ ఫోరం జిల్లా అధ్యక్షులు మారురు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్లో భూసార పరీక్షలు

గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ లో శుక్రవారం భూసార పరీక్షలు నిర్వహించారు. భూసార పరీక్ష కేంద్రం, అనంతపురం నుండి విచ్చేసిన వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ భూసార పరీక్ష, వాటి లాభాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. తర్వాత (స్టల్) భూసార పరీక్ష కేంద్రం, అనంతపురం నుండి ఏ వో శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ లిస్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ అనేది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సహకారం తో ఏర్పడింది. ఇందులో టీం లో ప్రిన్సిపల్, సైన్స్ టీచర్, ఆత్మా సిబ్బంది, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మరియు జిల్లా వ్యవసాయ అధికారి మొదలైన వారు కలిసి టీమ్ గా ఉంటారు.ప్రతి మోడల్ స్కూల్ కి 1 లక్ష విలువైన భూసార పరీక్ష మొబైల్ కిట్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అదే విధంగా భూసార పరీక్ష ఏ ప్రదేశం లో తీయాలి, ఎక్కడ తీయకూడదు, ఎంత లోతులో తీయాలి అనే విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. అలాగే భూసార పరీక్ష కేంద్రం, అనంతపురం నుండి ఏవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భూసార పరీక్ష పత్రాలు, వాటిలో ఉన్న పోషక విలువలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. భూసార పరీక్ష పత్రాల ఆధారంగా ఎరువుల వాడకం



చేపడితే రైతులకు పెట్టుబడి తగ్గుతుందని తెలియజేసి, వాళ్లకు అవగాహన కల్పించాలని కోరారు. అలాగే స్కూల్ ప్రాంగణం లో విద్యార్థులతో కలిసి మట్టి నమూనా తీసి, రైతు వివరాలు ఉంచి భూసార పరీక్ష కేంద్రం కు ఎలా పంపాలి అనే విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సతీష్ , సైన్స్ టీచర్ రిజ్వాన , పి ఈ టీ వెంకటేష్, ఏఈవో హరి, ఆత్మా ఎటిఎం అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొబేషనరీ ఎస్సైలకు డ్రోన్ ఆపరేటింగ్‌పై శిక్షణ



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ .జగదీష్ ఆదేశాలతో, డ్రోన్ ఆపరేటింగ్ పై ప్రొబేషనరీ ఎస్సైలకు తర్ఫీదునిచ్చారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది ప్రొబేషనరీ ఎస్సైలను స్థానిక డి.టి.సి ఆవరణకు రప్పించి సుశిక్షితులైన ఏ.ఆర్ పోలీసు సిబ్బంది డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణనిచ్చారు. ముందు గా... డ్రోన్ల సేవలు పోలీసులు ఏవిధంగా వినియోగించుకోవచ్చో డ్రోన్ ఆపరేటింగ్ లో సుశిక్షితుడైన కానిస్టేబుల్ వీరేంద్రనాథ్ రెడ్డి శిక్షణలో భాగంగా వివరించారు. అనంతరం అవుట్ డోర్ శిక్షణలో భాగంగా డ్రోన్లు ఎలా ఆపరేట్ చేయాలి, ఏలాంటి సందర్భాలలో డ్రోన్ ఎగురవేయవచ్చో ప్రాక్టికల్ గా చూయిస్తూ తర్ఫీదునిచ్చారు. డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు శాంతి భద్రతల పర్యవేక్షణలో ఎలా వాడవచ్చో శిక్షణ ఇచ్చారు.

## ఆర్డిటి సంస్థ పరిరక్షణ కోసం పోరాటం ఉదృతం చేస్తాం

### – ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే తిరుపాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ప్రజలకు విశేష సేవలు అందించిన ఆర్ డి టి సంస్థ పరిరక్షణ, ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ సాధించేంతవరకు పోరాటం ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే తిరుపాలు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎస్ కే యూనివర్సిటీలోవైస్ ఛాన్సలర్ ,రిజిస్టర్ కు కరపత్రాలను అందజేసి ఆర్ డి టి సేవలను, పరిరక్షణ ఆవశ్యతను, పోరాటాన్ని వివరించారు. ఉద్యోగస్తులు, విద్యార్థులు ఆర్డిటి సంస్థను కాపాడుకోవడానికి స్పందించి, ముందుకు రావాలని తిరుపాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు లోలూరు కుళ్ళాయప్ప, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రాచేపల్లి పాండు రంగయ్య, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నర్సంపల్లి లింగమయ్య, రామాంజనేయులు, పాల్గొన్నారు.



## అపరిశుభ్రత తొలగిద్దాం ఆరోగ్యంగా బతుకుదాం..

### స్వచ్ఛత పక్వాడ్ లో పిలుపు

కుందుర్పి, మేజర్ న్యూస్ : అపరిశుభ్రత తొలగించి అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడి మనుషులతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమ ముఖ్య అతిథి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ
ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. పరిసరాలను పాఠశాలలను గ్రామాన్ని అంచలంచెలుగా అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రంగా చేసుకున్నప్పుడే ఆ ప్రాంతంలో అనారోగ్యం రూపుమాపే అవకాశం ఉంటుందన్నారు. మనకు ప్రాణవాయువును ప్రసాదించే దేవతామూర్తులైన వృక్షాలను దైవంగా భావిస్తూ ప్రతిఒక్కరూ చెట్లను కాపాడుతు, పెంచాలని పిలుపునిచ్చారు. ప్రాణాంతకమైన ప్లాస్టిక్ ను వాడోదని, డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతప్ప, సుబ్బరామప్ప, మహేష్, వీరేష్, నాగవేణి, రాజేశ్వరి, గీతారాణి, రోచనాపాణి, సుదామణి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనశైలికోసమే స్వస్త్ నారీ

### – ఐసీడీఎస్ సీడీపీఓ లీలా పద్మావతి

రాయదుర్గం, మేజర్ న్యూస్: మహిళల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన జీవన శైలి కోసం కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారీ.. స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని రాయదుర్గం ఐసీడీఎస్ సీడీపీఓ లీలా పద్మావతి పేర్కొన్నారు. పట్టణంలోని మదర్ థెరిస్సా అంగన్ వాడీ కేంద్రంలో సూపర్వైజర్ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన స్వస్త్ నారీ.. స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీడీపీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల్లో ఊబకాయం తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భవతులు, బాలింతలకు అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందే సేవల గురించి వివరించారు. అలాగే ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన్ పథకం వినియోగం పై తెలియజేశారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలకు నిలయం ప్రభుత్వ ఆసుపత్రి

**- ఆసుపత్రి ప్రాంగణంలోనే మద్యం సేవిస్తున్న పట్టించుకోని అధికార యంత్రం**

**- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు పర్యవేక్షణ గాలికొదిలేశారు**



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మద్యం ప్రియులకు అడ్డాగా మారింది. ఆసుపత్రి ప్రాంగణంలో ఎటు చూసినా మద్యం బాటిళ్ల దర్శనమిస్తున్నాయి. కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం తమ ఏసీ గదులను ప్రత్యేక విధానాలతో ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తూ కొత్త హంగులతో నిర్మించుకున్న ఏసీ గదులను వదిలి పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేశారు. ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ఆసుపత్రి ప్రాంగణంలో ఏమి జరుగుతుందో తెలుసుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో ఉన్నతాధికారులు ఉన్నారంటూ సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. అటు సెక్యూరిటీ కాంట్రాక్టర్ కు ప్రతినెల 25 లక్షల ప్రజా సొమ్మును కట్టబెట్టి వారు తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్న ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న పట్టించుకునే నాథులే కరువయ్యారు. అసాంఘిక కార్యకలాపాలపై వారు చేస్తున్న మొద్దు నిద్రను వీడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ అలసత్వాన్ని వీడండి మహాప్రభ అని కోరుతున్నారు

# మున్సిపల్ చైర్మన్‌ను అధికారులను సన్మానించిన గణేష్ ఉత్సవ సమితి సభ్యులు



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : హిందూపురం గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మున్సిపల్ చైర్‌పర్సన్ డి.ఈ. రమేష్, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, కమిషనర్ మల్లికార్జునకు వినాయక నిమజ్జనం సందర్భంగా చేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వై టి పి శ్రీనివాసులు, ఆదర్శ్ కుమార్, నిమ్మకాయల రాము, రమేష్ రెడ్డి, పాండురంగారావు, టి కే బాబు, రమేష్, ఇతర సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బిటిపి గ్రామంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం

గుమ్మగట్ట మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రంలో బి టి పి గ్రామంలో పోషణ మాస కార్యక్రమం గవర్నమెంట్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి డాక్టర్ సందేశ్,పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ మాసం ప్రధాన లక్ష్యం గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలకు ఆరోగ్యం సంరక్షణ మరియు పోషకాహార సేవలను బలోపేతం చేయడం ముఖ్య కారణం తెలిపారు. పిల్లలకు ఆరోగ్యం కోసం సరైన ఆహారం, పుట్టిన గంటలోపు పిల్లలకు తల్లి మాతృపాలు ఇవ్వడం శిశువు ఆరోగ్యానికి చాలా ముఖ్యం అనీ, ఆరు నెలల వరకు తల్లిపాలు శ్రేయస్కరమని, ఆరు నెలల తర్వాత పోషకాహార తక్కువగా మోతాదులో, మృదువుగా శుభ్రంగా చేసి తినిపించడం. పిల్లలకు సరైన సమయానికి ఆహారం ఇవ్వడం, రోజుకు 8, 10 సార్లు తల్లిపాలు, రెండు నుంచి మూడు సార్లు ఘన ఆహారం ఇవ్వడం, శుభ్రత పాటించి చేతులు శుభ్రంగా కడుకోవడం నీరు ఆహార శు భ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సందేశ్ మాట్లాడుతూ అజీజ్ టీమ్ ఉభయ కాయం అంటారు. పిల్లలో ఉభయ కాయం రావడానికి కారణాలు ఎక్కువగా జింక్ ఫుడ్స్ స్టాఫ్ (డ్రింక్స్ స్వీట్స్ తినడంలో శారీరక శ్రమ లేకపోవడంలో పిల్లలు ఆటలకు బదులు మొబైల్ ఫోన్ టీవీ వీడియో గేమ్స్ ఎక్కువగా చూడడం బాల్యంలో వచ్చే శుభకాయాన్ని నివారించడానికి చిట్కాలు పిల్లలకు ఆహార అలవాట్లు మార్చాలి పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని తక్కువ ఆయిల్ ఫుడ్ జింక్ ఫుడ్ ను తగ్గించాలి మరియు ఆహారంలో చక్కెర నూనె వినియోగం తగ్గించాలి. ప్రతిరోజు వ్యాయామం శారీరక శ్రమ చేయించాలి. ఆటలు, అవుట్ ఫుట్, డోర్ గేమ్స్ స్పాట్టింగ్, సైక్లింగ్, చేయించాలి. పిల్లలు తినేటప్పుడు మొబైల్ ఫోన్ గేమ్స్ చూసేది తగ్గించాలి తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంజులా దేవి, సరోజమ్మ, మరియమ్మ లలిత, సూపర్వైజర్ ఆది బయమ్మ, ఏం ల్ హెచ్ పి గౌరీ, ఏఎన్ఎం రూబియా అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు తిప్పమ్మ గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.



# రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..

**- పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఎంఎస్ఐడిసి, సమగ్ర శిక్ష, హౌసింగ్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న వివిధ రకాల పనుల్లో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. పనులు పూర్తి అయ్యాక నెల దాటి ఒక్క బిల్ పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. కింద స్థాయిలో నెలదాటి అధికారుల దగ్గర ఉండరాదని, ఆన్ లైన్ లో బిల్ అప్లోడ్ చేయాలన్నారు. ఇందులో ఏదైనా తేడా కనిపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నెలకొకసారి ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెలకు సంబంధించి ఆర్.అండ్.బి పరిధిలో లక్ష్యం నిర్దేశించుకుని రహదారుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు పనుల వారిగా వివరాలు, ఎంత విలువైన పని పూర్తి చేశారు, ఎంత బిల్లు అప్లోడ్ చేశారు అనేది తెలపాలన్నారు. ఆర్.అండ్.బి శాఖ పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారుల గురించి ఎస్ఈ వివరించారు. జాతీయ రహదారి ఎన్.హెచ్44, ఎన్.హెచ్42, ఎన్.హెచ్54 4డి, ఎన్.హెచ్544డిడి మరియు ముఖ్యమైన రహదారుల గురించి తెలిపారు. ఆర్డబ్ల్యుఎస్ శాఖకు సంబంధించి జల్ జీవన్ మిషన్ కింద 798 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 410 పనులు పూర్తి కాగా, 354 పనులు పురోగతిలో ఉండగా, వాటిని వేగంగా చేపట్టాలన్నారు. ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపిఎంఎస్ఐడిసి) పరిధిలో నాబార్డ్ కింద చేపట్టిన సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రుల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, మెడికల్ కళాశాల విస్తరణ పనులు చేపట్టేలా దృష్టి సారించాలన్నారు. ఎ హౌసింగ్ శాఖ కింద అక్టోబర్ 2వతేదీ నాటికి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతివారం లక్ష్యం నిర్దేశించుకుని పనులు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. టిడ్కో పరిధిలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం, ఇళ్లలో మౌలిక వసతులు కల్పించడం చేపట్టాలని, ఇందుకు సంబంధించి మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు.

# కొత్త ఈ-పాస్ యంత్రాల పంపిణీ ప్రారంభం..

**- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**



**సత్యసాయి జిల్లా బ్యూరో మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాకు సంబంధించి మంజూరు చేసిన 1367 కొత్త ఈ-పాస్ యంత్రాలను శుక్రవారం సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ డీలర్లకు యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు డివిజన్ వారీగా షెడ్యూల్ ప్రకటించి, పాత యంత్రాలను తిరిగి స్వీకరించి వాటికి కొత్త ఈ-పాస్ యంత్రాలను అనుసంధానం చేశామన్నారు. ఇందుకు సంబంధించి గత రెండు రోజులుగా మండలాల వారీగా ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త యంత్రాల్లోని సౌకర్యాలను అధికారులచే డీలర్లకు వివరించారు. **కొత్త ఈ-పాస్ యంత్రాల ద్వారా:** కార్డు దారుడి కళ్ళు స్కాన్ చేసి, స్మార్ట్ కార్డు స్వైప్ చేసి, లేదా వేలిముద్రల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయవచ్చు.ఈ ఆధునిక సదుపాయాల వల్ల ఫెయిల్యూర్ కేసులు గణనీయంగా తగ్గడం తోపాటు రేషన్ సరుకులు వేగంగా, సులభంగా అందజేయగలుగుతున్నారని తెలిపారు. ఇకపై సెప్టెంబర్ 26వ తేదీ నుండి 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు వికలాంగులకు రేషన్ సరుకులు అందజేయడముతో జిల్లా వ్యాప్తంగా 1367 చౌక ధరల దుకాణాలలో ఈ-పాస్ యంత్రాల వినియోగం అధికారికంగా ప్రారంభం కానుందని ఆయన పేర్కొన్నారు.

# బలిజ కులంలోకి మిగతా వారిని కలిపే జీవోను ప్రభుత్వం రద్దు చేయాలి..

**- కాప్స్ రాక్స్ టీం,కాపు రామాంజనేయులు**



మడకశిర మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దొమ్మరి కులస్తులను వారి కులం పేరుతో అవమానించేలా పిలుస్తున్నారని వారి కులం పేరు మారుస్తూ జీఓ.నంబర్ 1793 ద్వారా వారి కులాన్ని గిరి బలిజ అని గుర్తిస్తున్నట్లు జీవో జారీ చేయడం వలన బలిజ కులస్థుల మనోభావాలు దెబ్బతింటున్నాయి.దొమ్మరి కులస్థుల ఆవేదన మాకు అర్థమైనది వారి కులం పట్ల జనాల్లో చిన్న చూపు ఉంటుంది కాబట్టి వారి కులం పేరు మార్చుకోవడానికి మేము కూడా సమర్థిస్తున్నాం కానీ ఆ బలిజ అనే పదం చేర్చడం బలిజ కులస్తులను కించపరచడమేనని తెలియజేస్తున్నాం ఇప్పటికే రాయలసీమ ప్రాంతంలో కొంతమంది రెడ్ల కుల ధ్రువీకరణ పత్రాలతో కాపు అని ఉండడం వలన కాపు కార్పొరేషన్ లోన్లను పొందినట్లు మాకు సమాచారం ఉన్నది ఇప్పుడు ఇలా బలిజలకు ఇలా చేయడం వలన రాబోవు కాలంలో నిజమైన బలిజ కులస్థులకు అవకాశాలు దెబ్బ తినే అవకాశం చాలా వరకు ఉంటుందని తెలియజేస్తున్నాం గిరి బలిజలో బలిజ అనే పదాన్ని తొలగించకపోతే మా బలిజ కులస్తులకు మద్దతుగా..తెలగ కాపు కులస్తులు కూడా పోరాటానికి సిద్ధం అవుతున్నారని తెలియజేస్తున్నాం.మెమోరాండం త్వరలోనే అన్ని మండల కేంద్రాలు అన్ని కలెక్టర్ ఆఫీసుల వద్ద నిరసన తెలియజేసి మెమో ఇస్తామని అప్పటికి ప్రభుత్వ నిర్ణయంలో మార్పు రాని పక్షంలో కర్ణాటక తమిళనాడు బలిజలను కూడా కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం సాగించే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం పెద్ద మనసుతో ఈ విషయం గురించి ఆలోచించి మా బలిజ కులస్థుల ఆత్మగౌరవం నిలిపే విధంగా మా బలిజ కులంలోకి మిగిలిన వారిని కలపవద్దని 1793 జీవోను వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని కాప్స్ రాక్స్ టీం కాపు రామాంజనేయులు ప్రకటనలో పేర్కొన్నారు.



## ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ మిషన్‌కు తూట్లు

### - చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి

### - రోగాలకు నిలయంగా మారిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మూడవ శనివారం వస్తే చాలు ఫోటోలకు ఫోజులిచ్చేందుకు ఎగబడి ముందుకు వచ్చే అధికార యంత్రాంగం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న అపరిశుభ్రత కనిపించకుండా వ్యవహరిస్తుండడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం జిల్లా ఉన్నతాధికారుల దృష్టి మరల్చేందుకు అప్పటికప్పుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ మిషన్ ఆసుపత్రిలో అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్నామని గొప్పలు డూపులు చేసుకుంటూ ప్రతినెల అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు. అదేవిధంగా రోడ్డుపై పారే వర్షపు నీరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుతున్న కనీసం వాటిని కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో రోగులకు వైద్యం అందుతుందో లేదో కానీ రోగాల బారిన మాత్రం తప్పకుండా పడతారని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే ఉన్నతాధికారుల కంటికి ఆసుపత్రిలో నెలకొన్న అపరిశుభ్రత కనిపించడం లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేక అధికారులు ఉన్న తమ క్యాబిన్ వదిలి రావడం లేదంటూ విమర్శిస్తున్నారు. కేవలం ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కాదని ఆసుపత్రి ప్రాంగణంలో నెలకొని ఉన్న ఇలాంటి అపరిశుభ్రతపై దృష్టి పెట్టాలని వారిని హితవు కోరుతున్నారు.

## గుమ్మగట్టలో డివైజర్లు పంపిణీ



గుమ్మగట్ట మేజర్ న్యూస్: స్వయం సహకార సంఘ సభ్యులకు ఆర్థిక సామాజిక లావాదేవీలు అధికారులకు సమర్పించేది కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఆణిమేటర్లకు డివైసర్లు పంపిణీ చేపట్టారు. గుమ్మగట్ట గ్రామంలో శ్రీలక్ష్మి మండల సమైక్య నందు శుక్రవారం స్త్రీ నిధి ఏ జి ఎం దయసాగర్ ఏపీఎం నారాయణస్వామి ఆధ్వర్యంలో ఆన్ మైటర్లకు డివైసర్లు పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా ఏపిఎం నారాయణస్వామి మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్క ఆనిమేటర్ శ్రీనిధి ఉన్నతి సంఘ సభ్యుల నుండి రికవరీ చేయాలని అలాగే సభ్యులకు కొత్త రుణాలు చేయించి సేవలు అందించాలని సంఘ సభ్యులకు అందుబాటులో ఉండి వారికి ఇబ్బంది కలిగించకుండా సహాయ సహకర్యాలు అందించాలని అన్నారు. గ్రూపులకు లోన్లు మంజూరైన వెంటనే సకాలంలో డాక్యుమెంట్ పూర్తిచేసి, బ్యాంకులో సమర్పించాల్సిందన్నారు. సంఘ సభ్యులు సరియైన సమయం అనిమేటర్లు సిబ్బందితో కలిసి తమ లావాదేవీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . కార్యక్రమంలో సిసి అనోక్, కులశేఖర్, అకౌంటెంట్ ప్రమీల, వివో ఏలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా ఇచ్చి పంటలను సంరక్షించండి..

### - ఏడీఏ కార్యాలయం ముందు ధర్నాలో సీపీఎం డిమాండ్

రాయదుర్గం, మేటర్ న్యూస్ : రైతులందరికీ పారదర్శకంగా యూరియా అందజేసి పంటలను సంరక్షించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున డిమాండ్ చేశారు. యూరియా కొరతతో అష్టకష్టాలు పడుతున్న అన్నదాతలకు అండగా పట్టణంలోని వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ లో మెట్ట భూములతో పాటు హెచ్చెల్సీ కెనాల్ ఆయకట్టులో సకాలంలో పంటలు సాగు చేశారు. అయితే పంటలకు అవసరమైన యూరియా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పంటల సాగుకు సరిపడా ఎరువులు సరాఫరా చేయాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసి, పొంతనలేని మాటలు మాట్లాడడం. సిగ్గుచేటన్నారు. అలా కాకుండా వినియోగం తగ్గించాలని చెప్పడం సమంజనం కాదన్నారు. అలాగే పలుకుబడి కలిగిన వారు యూరియాను స్టాకు పెట్టుకుని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగరాజు, మధు, తిమ్మరాజు, శంకర్, రమేష్, కృష్ణ నాయక్, ఆంజనేయులు, ఆశోక్ కుమార్, వన్నూరుస్వామి, అంజి పాల్గొన్నారు.



# మూల్యం చెల్లించుకోక తప్పదు అంటే ఏంటి పెద్దారెడ్డి..

### - మా వంతు మూల్యం మేము ఎప్పుడో చెల్లించుకున్నాం..

### - ఇప్పుడు కొత్తగా చెల్లించుకునేందుకు ఏమీ లేదు..!

### - మా ఎమ్మెల్యే,చైర్మన్ నీలా ఆలోచించలేదు, అభివృద్ధిపై దృష్టి పెట్టారు...

### - అలా ఆలోచిస్తే పరిస్థితి వేరేగా ఉంటుంది..

### - మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తాడిపత్రి టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు కౌంటరు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** మూల్యం చెల్లించుకోక తప్పదు అంటే ఏంటి పెద్దారెడ్డి అని టిడిపి కౌన్సిలర్లు ప్రశ్నించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయము నందు టిడిపి కౌన్సిలర్లు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు అంటూ అనంతపురంలో మీడియా ముందు చేసిన వ్యాఖ్యలకు టిడిపి కౌన్సిలర్లు కౌంటర్ ఇచ్చారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో మాకు మీరు ఎంత నరకం చూపించారో.. అందుకు సంబంధించి మీరు నాకు చూపించిన నరకానికి సంబంధించి మేము అప్పుడే ఎంత మూల్యం చెల్లించుకోవాలో అంత మూల్యం చెల్లించుకున్నాం..! మళ్లీ మేము ఇప్పుడు కొత్తగా చెల్లించుకునేదేముంది..! అంటూ తాడిపత్రి టిడిపి కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ముందుగా కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. వైసిపి అధికారం లోకి వచ్చిన వెంటనే ఎటువంటి సంబంధంలేని ప్రబోధానంద కేసు నాపై పెట్టడం. ఉదయం వాకింగ్ కు వెళ్లి వస్తుండగా మీ అనుచరులతో దాడి చేయించలేదా, అలాగే వైసీపీ పార్టీలోకి రావాలని ఒక మహిళతో నాకు అక్రమ కేసు పెట్టించలేదా అంటూ ప్రశ్నించారు. గతంలో జరిగిన దాడులు ఇప్పుడు జరగడంలేదని మీ కార్యకర్తలు నాయకులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. వైసిపి నేత సూర్య ప్రభాకర్ బాబుపై జరిగిన దాడి కూడా టిడిపికి సంబంధం లేదని వారి వ్యక్తిగత సమస్యలతో దాడి జరిగిందని అన్నారు. అలాగే వైస్ చైర్మన్ తలారి అరుణ మాట్లాడుతూ తాను మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన తర్వాత గత వైసిపి ప్రభుత్వ హయాంలో తనతోపాటు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటున్న తన కుటుంబ సభ్యులందరిపై అక్రమ కేసులు బనాయించిన విషయం వాస్తవం కాదా అంటూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని సూటిగా ప్రశ్నించారు. టిడిపి మహిళా కౌన్సిలర్ రేష్మ పర్వీన్ మాట్లాడుతూ తమ పార్టీలోకి వస్తారా లేదా అంటూ నా ఇంటి మీదకు వచ్చి దౌర్జన్యం చేయడమే కాకుండా అభము శుభము తెలియని తన భర్త అడ్వకేట్ హనీఫ్ పై కూడా 307 కేసులు బనాయించడం నిజం కాదా..? అంతేకాకుండా తాను టూ వీలర్ పై వస్తుండగా ఎదురుగా వచ్చి యాక్సిడెంట్ చేయడం కూడా నిజం కాదా..? అంటూ ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమార్లకు భయపడి తాను తన భర్త పిల్లలు వదిలేసి ఇతర ప్రాంతాల్లో తల దాచుకున్నామని విచారం వ్యక్తం చేశారు.అలాగే వైస్ చైర్మన్ షెక్షావలి మాట్లాడుతూ తిమ్మంపల్లి నుండి మీ అనుచరులను పిలిపించి నా వార్డులో నాపై దాడి చేయించలేదని సూటిగా ప్రశ్నించారు. జరిగిన దాడిపై పోలీస్ అధికారులను సంప్రదిస్తే కనీసం న్యాయం కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే టిడిపికి మహిళా కౌన్సిలర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సిపిఐ కాలనీ వద్ద ఉన్న ఎస్టీపి వద్ద జరిగిన గొడవల్లో తాను లేకున్నప్పటికీ.. తనకు సంబంధం లేనప్పటికీ.. తాను ఒక మహిళను అని కూడా విచక్షణ లేకుండా తనపై హత్యాయత్నం కేసు ఎలా బనాయిస్తారని ఆమె ప్రశ్నించారు. తాను కూడా ఆ కేసులు భయపడి కుటుంబంలో సహా ఇతర ప్రాంతంలో తలదాచుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు.ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి కక్ష సాధింపులు ఆలోచించలేదని అభివృద్ధిపై దృష్టి పెట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని మున్సిపాలిటీలు ఉన్నప్పటికీ... ఒక తాడిపత్రిలో మాత్రమే టిడిపి మున్సిపల్ పాలకవర్గం ఉన్న సమయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తమను ఇబ్బందులకు గురి చేయడం తో తాము అప్పట్లోనే మూల్యం చెల్లించలేదా అని ప్రశ్నించారు..? తాజాగా తాము మళ్ళీ కొత్తగా చెల్లించే మూల్యం ఏంటో అర్థం కావడం లేదని వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.!

# సమగ్ర శిక్ష ఏపీసీ అవినీతి అక్రమాలు

### - సెక్టోరియల్ ఆఫీసర్ల నియామకాల్లో రిజర్వేషన్ వర్గాలకు ద్రోహం చేయడాన్ని ఖండిస్తున్నాం

### - రిజర్వేషన్స్ సాధికారిక పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తీసుకున్న నిర్ణయాలు పట్ల ప్రస్తుత కలెక్టర్ సమీక్షించి న్యాయం చేయాలని రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవీ ఉజ్వల్ కోరారు. గత కలెక్టర్ వినోద్ కుమార్ సమగ్ర శిక్ష సెక్టోరియల్ పోస్టులు నోటిఫికేషన్ ఇచ్చి సంవత్సరం తర్వాత రద్దయిన నోటిఫికేషన్లో ఇది పోస్ట్ క్లబ్ చేయాల్సిన ఉండగా, ఉన్న 8 పోస్టుల్లో కేవలం రెండు పోస్టులు మాత్రమే పెద్ద మొత్తంలో చేతులు మారి భర్తీ చేశారని ఆరోపణలున్నాయన్నారు. ఈ వ్యవహారంలో భారీగా అవినీతి జరిగిందని, తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్‌లో కూడా సమగ్ర శిక్ష ఏపీసీ భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిరదని జిల్లాలోని కుల సంఘ నాయకులు, ప్రజాసంఘ నాయకులు అనేకసార్లు కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. పోస్టుల భర్తీలో ఇంటర్వ్యూకు హాజరైన వారందరి మార్పులు బయటికి చెప్పకుండా.. చెప్పమని గత కలెక్టర్‌ని, ఏపీసీని కోరినా.. వివరాలను రహస్యంగా పెట్టి తనకు కావాల్సిన వారి పేర్లను ఎంపిక చేసి రహస్యంగా రాష్ట్రస్థాయి అధికారులు ఆమోదం కోసం పంపడం జరిగిందని ఆరోపించారు. దీనిలో ప్రతిభకు తొక్కేసి తమకు కావాల్సిన వారిని నియమించుకోవడానికి సమగ్ర శిక్ష ఏమైనా ఏపీసీ జాగీరా ? అని ప్రశ్నించారు. అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్స్ నియామక ఫైలు సమగ్ర శిక్ష ఏపిసి గత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కుమ్మక్కయ్యారన నడానికి నిదర్శనం.. ఇటీవల విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన ప్రొసీడిరగ్స్ అన్నారు. కమిషనర్ ఇచ్చిన ప్రొసీడిరగ్స్‌లో జిఓ నంబర్ 2, జీవో నెంబర్ 10 ఫాలో కావాలని ఇస్తే.. దానికి గత జిల్లా కలెక్టర్, ఏపీసీ అందుకు విరుద్ధంగా అసిస్టెంట్ ఐఈడి పోస్ట్‌కు రీ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. రూల్స్ విరుద్ధంగా బడుగు బలహీన వర్గాలకు ద్రోహం చేసి ఇద్దరు కలిసి అవినీతికి పాల్పడి మార్స్డ్ డిస్ప్లే చేయకుండా దొంగ దారిలో స్టేట్ ఆఫీసుకు ఫైలు పంపిన విధానం రూల్స్‌కు వ్యతిరేకం అన్నారు. కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గత జిల్లా కలెక్టర్, సమగ్ర శిక్ష ఏపీసి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ రిజర్వేషన్ వర్గాల కోసం రిజర్వేషన్ వర్గాలకు వ్యతిరేకంగా పనిచేసిన విధానాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుత కలెక్టర్ కొత్తగా భాద్యతలు తీసుకున్న ఓ.ఆనంద్.. విద్యాశాఖలో రిజర్వేషన్ వర్గాలకు న్యాయం చేయాలని, రాజ్యాంగ ద్ధమైన పాలన చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిజార్వేషన్ ఎంప్లాయిూస్ ఫెడరేషన్ ఆర్ఈఎఫ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ వైస్ చెర్మన్ వలగొండ రామకృష్ణ, రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ జిల్లా అధ్యక్షుడు ముత్యాల్‌రాజ్, మారెప్ప పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### – ఏఐఎస్ఎఫ్ నాయకులు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వేమారెడ్డి సర్కిల్ నందు ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి జిల్లాశేషం మహేంద్ర ఆధ్వర్యంలో నాయకులు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయి అంటూ ఆరోపించారు. ఏ విద్యార్థి ఖాతాలో జమ కాలేదన్నారు. వైద్య విద్యను ప్రభు త్వం దూరం చేయాలని కుట్ర పన్నుతోంది. అందులో భాగంగానే పిపిపి విధానం తీసుకు వచ్చి పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్ష లాగా ప్రైవేట్ పరం చేస్తోందని విమర్శించారు. వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల తో పాటు విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, చలో అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గణేష్, శీనా, మహేష్, బాబు, బ్రహ్మయ్య, సురేంద్ర, రోహిత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన

### – బాలికల భద్రత ప్రాముఖ్యతపై పోలీసుల ప్రత్యేక కార్యక్రమం

తనకల్లు, మేజర్ న్యూస్ : నేటి సమాజంలో బాలి కలు, మహిళలపై జరుగుతున్న ఆకృ త్యాలు, అఘాయి త్యాలను అరికట్టేం దుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బాలికల భద్రత కోసం రూపక ల్పన చేసిన శక్తి యాప్ పై అవగాహన కార్య క్రమాన్ని మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో శ్రీ సరస్వతి విద్యాసంస్థల్లో శు క్రవారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా పోలీసులు చలపతి మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎప్పుడైనా ఇబ్బందు లకు గురైనప్పుడు వెంటనే శక్తి యాప్ ద్వారా సహాయం పొందవచ్చని, ఒక బటన్ నొక్కగానే సమీపంలోని పోలీసు సిబ్బంది సహాయక చర్యలు ప్రారంభిస్తారని వివరించారు. విద్యార్థులు స్వీయ రక్షణ పట్ల అప్రమ త్తంగా ఉండాలని, చుట్టూ జరిగే అను మానాస్పద పరిస్థితు లను వెంటనే పోలీసులకు తెలియ జేయాలని సూచిం చారు. చైర్మన్ సనత్‌కుమార్, పీజీ నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శక్తి యాప్ వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సనత్‌కుమార్, కరస్పాండెంట్ పి.జి. నరేష్, శక్తి టీమ్ చలపతి ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంజునాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నల్లమాడ, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజునాథరెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆయన స్వగృహంలో తెదేపా నాయ కులు సమక్షంలో ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి, దుశ్శా లువ, పూలమాలలతో సత్కరించి జన్మదిన వేడుకలు నిర్వహిం చినట్లు నాయకులు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల మంజునాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను జరుపు కోవాలని ఆయురారో గ్యాలతో గడపాలని భగవంతున్ని ఆకా క్షించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు,సర్పంచ్ తనయుడు సోను, నితీష్ కుమార్ నాయక్, పూల రామయ్య, పాపారాయుడు, అగ్గి రాముడు, నరసిం హులు, ఆటో మహబూబ్ బాషా, సర్వేయర్ గంగాద్రి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హేమ మండల సమాఖ్య 21వ వార్షిక మహాసభ




అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని హేమ మండల సమైక్య నందు 20వ మహాసభ, హేమ మండల్ సమాఖ్య భవనంలో శుక్రవారం హేమ మండల అధ్యక్షురాలు సుజాత కార్యదర్శి లతా కోశాధికారి సుమ ఉపాధ్యక్షురాలు షాహిదా సహాయ కార్యదర్శి లతా పార్వతమ్మ సమక్షంలో ఘనంగా 21వ వార్షిక మహాసభను ఘనంగా నిర్వహించడం జరిగింది. 2024-2025 వ ఆర్థిక సంవత్సరం ఆర్థిక లావాదేవీలు, ఆదాయ వ్యయాలు, 2025-2026 ఆర్థిక ప్రణాళిక ఆమోదం, మిగులు లోటు వివిధ నిధులు ఏర్పాటు పాలకవర్గాల సభ్యుల హాజరు లావాదేవీల పరిశీలన అవసరమైతే ఉప నిధులకు సవరణ వివిధ స్థాయి సమైక్యాల్లో సహకార సభ్యత్వం పాలకవర్గ సభ్యుల ఎన్నిక అవసరమైతే తొలగింపు. మహాసభ సమావేశంలో సభ్యులందరూ ఏకాగ్రీవంగా తీర్మానం చేశారు. పై అంశాలు మహాసభలో చర్చించి తీర్మానించడం జరిగింది .ఈ సమావేశానికి ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప ఎల్సి లక్ష్మీకాంత్, అంజి మండల సమైక్యం నందు సీసీలు భాస్కర్, గోపాల్, వీరేష్, నాగరాజు, ఎఫ్ పి ఓ శ్రీనివాసులు, అకౌంటెంట్లు వరలక్ష్మి, కెంచమ్మ మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా జేసీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఏపీ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం

### – కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం

**కదిరి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు సచివాల సిబ్బంది మనోభావాలు దెబ్బతినేలా కేవలం ఒక వ్యవస్థ మాత్రమే పనిచేస్తుంది, మిగతా ప్రభుత్వ శాఖలలో ఎవరు పని చేయట్లేదు, ఎవరికి పని లేదు అని ఏక వచనం ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రామ మోహన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు వ్యతిరేకిస్తూ సొంత ఏజెండాతో జాయింట్ కలెక్టర్ ఇష్టానుసారంగా వ్యాఖ్యానించడం అనేది ఎంతో నిబద్ధత, నాణ్యమైన సేవలు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు సచివాలయాల ఇతర సిబ్బంది సేవలను అవహేళన చేస్తూ మాట్లాడటం అనేది కేవలం పక్షపాత వైఖరిని తెలియజే స్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ప్రజల ముందుకు తీసుకుని వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు సచివాల సిబ్బంది మనోభావాలు దెబ్బ తినే లాగా మాట్లాడటం చాలా బాధకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు ఎవ్వరూ చేయకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడంతో పాటు ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు సత్వవ సిబ్బంది మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యానించిన ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షుడు డి. విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, కోశాధికారి శ్రావణ్, పంచాయతీ కార్యదర్శులు జైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గోపీనాథ్, రాము, ధనుంజయ, చంద్ర, విజయ్ నాయక్, శ్రీకాంత్, మహమ్మద్ అలీ, నారాయణ స్వామి, రమేష్, త్రివేణి, మమత, విజయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, చక్రి తదితరులు ఉన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ చేయాలి


### – జిల్లా నూతన కలెక్టర్‌కు సిపిఐ జిల్లా ప్రతినిధి బృందం వినతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో రైతులు పంటల సాగుకు అవసరమైన యూరియా, ప్రత్యామ్నాయ విత్తనాలను, కాంప్లెక్స్ ఎరువులను, పురుగుల మందులను, రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ కుమార్ ను సిపిఐ జిల్లా ప్రతినిధి బృందం కోరింది. ఇటీవలే జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ ను శుక్రవారం ఆయన కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి నేతృత్వంలో బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతులు యూరియా, ప్రత్యామ్నాయ విత్తనాల కోసం పడుతున్న అవస్థలను కలెక్టర్ కు వివరించారు. హెచ్ ఎల్ సి కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించి చివరి ఆయకట్టు వరకు నీరు ఇవ్వాలని కోరారు. రైతులకు గత నెల విడుదల చేసిన ఫసల్ బీమా రూ.77.49 కోట్లు ఇంతవరకు రైతుల ఖాతాలో జమ్మూ కాలేదని, వెంటనే జమ చేయాలని కోరారు. జిల్లా సర్వజన ఆస్పత్రిలో సెక్యూరిటీ పారిశుధ్య




కార్మికులకు ఏజెన్సీ నిర్వాహకులు ఈపీఎఫ్ నామమాత్రంగా కడుతున్నారని, కార్మికులకు ఈపీఎఫ్ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు సి మల్లికార్జున, జె రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ మంజూరు కై ఎదురుచూపులు



కదిరి, మేజర్ న్యూస్: కదిరి డిపో నందు డ్రైవర్ గా పనిచేస్తూ 2021 సెప్టెంబర్ 30న పదవీ విరమణ చేసిన బి.చంద్రశేఖర్ రెడ్డి తన కు వచ్చే ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ ను ఇప్పించాలని కడప రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కు అభ్యర్థించారు. పదవీ విరమణ చెంది నాలుగు సంవత్సరాలు ములు గడిచినా తనకు పెన్షన్ మంజూరు కాలేదని ఆవేదన చెందారు. సమాచారం చట్టం 2005 మేరకు పి.ఎఫ్ ఆఫీసు,బర్కత్ పూరకు లేఖ రాశారు. పి.ఎఫ్ ఆఫీసు,బర్కత్పూరా వారు తన పెన్షన్ మంజూరు పేపర్లు 2022 ఆగస్టు 10న రీజినల్ ఆఫీస్ కడపకు పంపామని, కడప లో ఫించన్ తీసుకొనుటకు పోవాలని లెటర్ లో పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగి కడప లో అధికారుల ను కలవగా తమకు బర్కత్ పూర నుంచి ఉత్తర్వులు రాలేద ని చెప్పారని తెలిపారు. బర్కత్ పూర పి.ఎఫ్ వారు పంపినామని చెబుతున్నారు. కానీ కడప పి.ఎఫ్ వారు రాలేదని చెబుతున్నార్నారు. వీరిద్దరి అధికారుల మధ్యలో తనకు పెన్షన్ మంజూరు కాకపోగా, అనారోగ్యంతో చాలా ఇబ్బందులు అనారోగ్యంతో, వచ్చే అరకొర పెన్షన్ అయినా అధికారులు తన పైన మానవత్వం తో స్పందించి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నాడు. పి.ఎఫ్ అధికారులు ఈ విషయం లో రిటైర్డ్ ఉద్యోగికి న్యాయం చేయాలని కదిరి రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు హరి మోహన్, బాషా, జి.జి.క్రిష్ణ, సురేంద్రరెడ్డి, నరసింగరావు డిమాండ్ చేశారు.

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడిపై దాడిని ఖండించిన నాయకులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని కార్మిక కర్షక కార్యాలయంలో శుక్రవారం సిపిఎం మండల కమిటీ నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కొత్తచెరువులో రెండు రోజుల క్రితం డ్వాక్రా మహిళలకు సంబంధించిన రూ.8 లక్షలు కొత్తచెరువు సీసీ సీసీ రవీంద్ర ఆయనతోపాటు ఓ మహిళ కలిసి కాజేసి ఇల్లు నిర్మాణం చేసు కున్నారని బాధితు లకు డ్వాక్రా మహిళా సంఘంలో ఉన్న వారికి న్యాయం చేయాలని ఈ.ఎస్ వెంకటేష్ బాధితులతో కలుపుకొని వెలుగు కార్యాలయం దగ్గరికి వెళ్లి సిసి రవీంద్ర ఆ మహిళను ప్రశ్నిస్తున్న సందర్భంలో అక్క డున్న కొంతమంది మహిళలకు సంబంధించిన బంధువులు అదేవిధంగా సిసి రవీంద్ర ఈ ఎస్ వెంకటేష్ పై దాడి చేసి దుర్భాషలాడి దాడి చేయడం జరిగిందన్నారు. ఇలా దాడులు చేయడం దుర్మార్గ చర్యని చిలమత్తూరు మండల సిపిఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. సిసి రవీంద్రను ఆ మహిళపై కేసు నమోదు చేసి, బాధితులకు డబ్బులు రికవరీ చేయాలని లేని పక్షంలో పిడి కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర ,సుధాకర్, నాగరాజు, నరసింహ, అశ్వర్థ రెడ్డి, సదా శివారెడ్డి పాల్గొన్నారు.





## వీఆర్ఏల రెండవ రోజు ఆందోళన

### - మద్దతు తెలిపిన ప్రజా ప్రతినిధులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు నిర్వహించిన కార్యక్రమానికి పలు రాజకీయ నాయక పక్షాల మద్దతు తెలిపారు. కనీస వేతన పెంపు, ఉద్యోగ భద్రత, అర్హత కల వారికి ప్రమోషన్లు తదితర అంశాల సాధన, తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి గత రెండు రోజులుగా వీఆర్ఏలు చేపడుతున్న ధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం సిపిఎం నాయకులు తమ మద్దతు ప్రకటించారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి, డిమాండ్ల సాధనకు ప్రభుత్వానికి వినతి పత్రం అందిస్తామని, ఈ విషయాన్ని ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకుని వెళ్తామని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ మనోహర్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన డీఎంఅండ్ హెచ్ఓ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: తీవ్ర జ్వరం బారిన పడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన విద్యార్థి షాహిద్ కుటుంబాన్ని శుక్రవారం డిఎంఎంహెచ్ఓ డాక్టర్‌పై రోజా బేగం సందర్శించి బాధితులను పరామర్శిం చారు. కుటుంబ సభ్యుల నుండి వివరాలు సేకరిం చారు. షాహిద్ కుటుంబం నివసిస్తున్న ప్రాంతంలో జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు, ఇంటింటా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల తో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్న విద్యార్థి షాహిద్ కు తల్లిదండ్రులు కదిరి అనంతపురం లోని ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించారు. సకాలంలో సరైన వైద్యం అందక శరీరంలో పలు అవయవాలు దెబ్బ తినడంతో మృతి చెందడం జరిగిందన్నారు. ఎవరైనా వ్యాధి సోకిన ప్రారంభ దశలోనే శిక్షణ పొందిన వైద్యుల వద్ద గాని, ప్రభుత్వ ఆసుపత్రుల లో గాని వైద్య సేవలు సకాలంలో పొందాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు, సూచనలు ప్రజలకు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మలేరియా ఆఫీసర్ ఓబులు, స్థానిక వైద్యాధికారి శ్వేత, సిహెచ్ఓ వన్నప్ప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి న్యాయం చేయండి

అనంతపురం, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా, ఒడిసి మండలం, తుమ్మల కుంట్లపల్లి గ్రామానికి చెందిన, జి అంజన్నప్ప, తండ్రి పేరు గంగన్న, మెగా డీఎస్సీ 2025 నందు విహెచ్ కేటగిరిలో 40% అర్హత కలిగి ఉన్నా కూడా సెలక్షన్ లిస్ట్ లో అంజనప్ప పేరు లేక పోవడం చాలా బాధాకరం. అంజనప్ప తర్వాత వీహెచ్ కేటగిరీలో ఉన్నవారికి సెలెక్ట్ చేయడం వెనుక చాలా అవినీతి అక్రమాలు జరిగాయని అనుమానంగా ఉంది అని, ఈ విషయమై కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి డీఎస్సీ నియామకంలో తప్పులకు చోటు ఇచ్చిన అధికారులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్యాయం జరిగినటువంటి అంజినప్పకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు వసంత కుమార్, సహాయ కార్యదర్శి రాజేష్, దొనస్వామి, బొమ్మ శంకర , అంజనప్ప, రామచంద్ర, పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కొత్తచెరువు, మేజర్ న్యూస్: పుష్కలమైన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ అయ్యగారి రజిత అన్నారు. కొత్తచెరువు మండలం మరకుంటపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పోషణ్ మాహ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గర్భిణులు, బాలింతలు శిశువులు తీసుకోవాల్సిన పోస్టికాహారం గురించి తెలిపారు. అందుబాటులో కారు చౌకగా దొరికే పండ్లు, కూరగాయల గురించి ఆమె చక్కగా వివరించారు. పాలు, గుడ్లు విరివిగా తీసుకోవాలని సూచించారు. అప్పుడే పుట్టిన బిడ్డ సహా తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తయ్యాకే పెళ్లి చేయాలని, లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతకు



ముందు కుటుంబంలోని భార్య, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తామని తండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అమ్మ పేరుతో ఒక మొక్క చొప్పున నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాద్రి, ఉమాదేవి, అంగన్వాడీ వర్కర్లు శ్రావణి, సరోజ, ఆశా కార్యకర్త చంద్రకళ పాల్గొన్నారు.

# ఎట్టకేలకు స్పందించిన కొత్తచెరువు రెవిన్యూ అధికారులు

## - మామిళ్లకుంట క్రాస్ స్మశాన వాటికకు సరిహద్దులు

కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు మండలం లోచర్ల పంచాయతీ మామిళ్ళకుంట క్రాస్ గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి లేని స్మశాన వాటిక ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు వలన సాధించారు. శుక్రవారం కొత్తచెరువు రెవెన్యూ అధికారులు మామిళ్ళకుంట క్రాస్ ప్రాంతంలో స్మశాన వాటిక సరిహద్దులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న దళిత కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సి.రామకృష్ణ మాట్లాడుతూ ... సంవత్సరాల తరబడి అధికారుల చుట్టూ తిరిగి తిరిగి దళిత కాలనీవాసులకు విసుగు పుట్టి సిపిఎం పార్టీ నాయకులు ఆశ్రయించడంతో వారి పోరాటాల వలన చివరికి మామిల్ల కుంట క్రాస్ దళిత కాలనీవాసులకు సిపిఎం ఆధ్వర్యంలో



రెవెన్యూ అధికారులు స్మశాన వాటిక కు హద్దులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ఇ.ఎస్.వెంకటేష్, లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ , పైపల్లి గంగాధర, పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి

అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయం యూనియన్ ఉద్యోగుల పిలుపుమేరకు మండలంలోని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది అన్ని శాఖల ఉద్యోగులు కలిసి స్థానిక గ్రామ సచివాలయ ఉద్యోగుల పలు డిమాండ్లను పరిష్కరించాలని ఎంపీడీవో రామారావుకు మెమోరాండంను అందజేశారు. వారు మాట్లాడుతూ అందరూ సచివాలయం ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చి, అన్ని శాఖల ఉద్యోగులకు వారి విద్యార్హత సర్వీస్ ఆధారంగా ప్రమోషన్ ఛానల్ కల్పించాలని అలానే డోర్ టు డోర్ సర్వేలు, క్లస్టర్ మ్యాపింగ్ చేసి వాలంటరీ విధులు నిర్వహించడం అనేది మా ఆత్మగౌరవాన్ని దెబ్బే తీసే విధానాన్ని తీసివేయాలని వారు డిమాండ్ లో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయడం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో రామారావు తెలిపినట్లు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తెలిపారు.



ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, నరేష్ బాబు, ఈరన్న, సురేష్, యోగానంద్, గౌరమ్మ, నాగమణి, వీర కరియప్ప , సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో గ్రామ సభ



కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై కొత్తచెరువు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలతో కలిసి సమాసాత్మకమైన గ్రామాలలో గ్రామసభ నిర్వహించారు. కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ కొత్తచెరువు మండలంలోని సమస్యాత్మక గ్రామమైన బండపల్లికి వెళ్లి గ్రామసభ నిర్వహించి అక్కడి ప్రజలకు సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అలాగే సమస్యలపై చర్చించారు. పోలీస్ సేవలు అయిన డయల్ 112, రోడ్డు ప్రమాదాలు, మహిళా నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. సమస్యలు ఎదురైతే వెంటనే డయల్ 112, ఫోన్ చేయాలని సూచించారు. ముఖ్యంగా మహిళ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మారుతి శంకర్ ,పోలీస్ సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

## రైలులో నుంచి పడి వ్యక్తి మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ : నగర శివారులోని హెచ్ ఎల్ సి కెనాల్ సమీపంలో 50 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన ఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. అనంతపురం తాటిచెర్ల రైల్వే స్టేషన్ల మధ్యలో ఈ ఘటన చోటు చేసుకుందని రైల్వే ఎస్సై వెంకటేష్ తెలిపారు. మృతుడు 50 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిగా గుర్తించామని తెలిపారు. మృతుడు పింక్ కలర్ షర్ట్ వైట్ బ్లూ కలర్ చెక్స్ కలిగిన షర్టు ధరించి ఉన్నాడన్నారు. నీలం కలర్ షార్ట్ ధరించాడన్నారు. అతని వద్ద ఎలాంటి ఆనవాళ్లు లభించలేదని ఆయన తెలియజేశారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మార్చురీకి తరలించామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9440627662 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.